# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం



రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 309 | హైదరాబాద్ | శుక్రవారం | 25-04-2025 | పేజీలు: 08 | వెల 4/-


## జాతీయ అధ్యక్షుడు ఎవరు?

రాష్ట్రం ఏర్పడ్డప్పుడు, ఇప్పుడు పీసీసీ అధ్యక్షులు బీసీలే

బీసీని లేదా ఎస్సీని రాష్ట్ర అధ్యక్షుడిని చేయండి

విలాసాలకు హెలికాప్టర్ వాడే అలవాటు లేదు

మీలాగా సొంత హెలికాప్టర్ కాంగ్రెస్ కు లేదు

ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ వ్యాఖ్యలు



**హైదరాబాద్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర శాఖ ప్రెసిడెంట్ ఎవరు?..జాతీయ అధ్యక్షుడు ఎవరు? అని ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. కేటీఆర్ దమ్ముంటే రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పదవి తెచ్చుకో అని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి లాగ పీసీసి అధ్యక్షుడు అయిన రెండు సంవత్సరాలలో ముఖ్యమంత్రివి కావాలన్నారు. మీడియాతో మాట్లాడిన అద్దంకి.. బీఆర్ఎస్, కేటీఆర్‌ను తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు, ఇప్పుడు పీసీసీ అధ్యక్షులు

..మిగతా 2లో

## పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే ఊరుకోం

కాంగ్రెస్ నాయకుల్లారా... ఖబడ్దార్

వరంగల్ జిల్లాలో పర్యటనలో ఎమ్మెల్సీ కవిత

కాంగ్రెస్ ప్రభుత్వం నిప్పులు చెరిగిన కవిత.



2

## రేవంత్ సర్కార్ విఫలం

తెలంగాణపై సీఎంకే చిత్తశుద్ధి లేదు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



**హైదరాబాద్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**

కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కాపాడుకోవడం, ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న బంకచర్ల ప్రాజెక్టు సమస్యను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. వాగ్దానాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పాటైన తెలంగాణ విజన్ ఈ ప్రభుత్వానికి ఎక్కడ ఉందని నిలదీశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఎక్స్ టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టులు (ఈఏఈ)కి సంబంధించి ఏపీ, తెలంగాణ మధ్య ఉన్న రూ.8,929 కోట్ల రుణ కేటాయింపులపై చర్యలు తీసుకోలేకపోతున్నదని, ఇక ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఎప్పుడో లక్ష్యం తప్పిందని ధ్వజమెత్తారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో ఇచ్చిన వాగ్దానాల అమలులో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో విఫలం అయిందని ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఇవాళ ఎక్స్ వేదికగా ఈ విమర్శలు గుప్పించారు.

## కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తాం

భారత ఆత్మపై ఉగ్రవాదులు దాడి చేశారు

ఎక్కడ నక్కినా సరే వెతికి పట్టుకుంటాం

**పహల్గామ్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**

జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడికి పాల్పడిన వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రధాని మోడీ హెచ్చరించారు. ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామని వార్నింగ్ ఇచ్చారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని..

..మిగతా 2లో



## కాంగ్రెస్ పాలనలో పల్లె కన్నీరు

పూర్తిగా గాడితప్పిన గ్రామస్వరాజ్యం


పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం చేస్తున్న సీఎం రేవంత్

ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికల్లేవ్

కనీస వసతులకు దూరమైన పల్లెవాసులు

కేసీఆర్ హయాంలో ప్రతీ పల్లెలో ప్రగతి పరుగులు

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2

## చౌకబారు రాజకీయాలు మానుకోండి

కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్



2

## "ఆ ప్రాజెక్టును ఆపండి"..

గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు..

తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజనీర్ఇన్‌చీఫ్ లేఖ

లేఖలో గోదావరి బనకచర్ల లింక్ విషయం ప్రస్తావన



2

# జాతీయ అధ్యక్షుడు ఎవరు?




**మొదటిపేజి తరువాయి**

బీసీలే అన్నారు. దమ్ముంటే తమ పార్టీలో బీసీని లేదా ఎస్సీని రాష్ట్ర అధ్యక్షుడిని చేయండి? అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ లాగ విలాసాలకు హెలికాప్టర్ వాడే అలవాటు కాంగ్రెస్ కు లేదని.. తమలాగా సొంత హెలికాప్టర్ కాంగ్రెస్‌కు లేదని అద్దంకి దయాకర్ అన్నారు. "రెండు మూడు ప్రోగ్రామ్స్ ఉంటే ఆర్థిక భారం పడకుండా హెలికాప్టర్ వాడుతున్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ అని పెడుతున్నారు. బీఆర్ఎస్ రజతోత్సవాలా? టీఆర్ఎస్ రజతోత్సవాలా? బీఆర్ఎస్ పుట్టి 3ఏళ్లు, టీఆర్ఎస్ కనుమరుగై మూడు ఏళ్లు. దేని రజతోత్సవాలో చెప్పాలి. బీఆర్ఎస్ జనతా గ్యారేజ్ సమస్యలు చెప్పుకోవడానికి ప్రజలు వస్తున్నారు అని కేటీఆర్ అంటున్నారు. జనతా గ్యారేజ్ లో ఓనర్ కొడుకు విలన్. మీ జనతా గ్యారేజ్ లో కేటిఆర్ నువ్వు విలన్ అన్నట్లా? కేసీఆర్ పిలుపు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు అంటున్నారు. ఇప్పటికే కేటిఆర్, హరీష్ రావు, కవితలు ప్రజలకు కథలు చెప్తున్నారు. కేసీఆర్ బయటకు వచ్చి పిట్ట కథలు చెప్తారా?" అని ఎమ్మెల్సీ ప్రశ్నించారు.

సభ కోసం 300 కోట్లు ఖర్చు పెట్టి జనాన్ని తరలిస్తున్నారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆరోపించారు. చేయి గుర్తుకు వ్యతిరేకంగా గులాబీ కాడకు కమలం పువ్వు అంటుపెట్టారని.. సన్న బియ్యం తెలంగాణలో ఇస్తుంటే.. ఏపీలో కూటమి ప్రభుత్వం ఎందుకు ఇవ్వట్లేదో బీజేపీ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ బీజేపీ కోసమే బ్రతుకుతున్నదని.. మళ్ళీ ఎన్డీయేలకు పోవాలని కేటిఆర్ చంద్రబాబుకు బిస్కెట్లు వేస్తున్నడని విమర్శించారు.



# పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే ఊరుకోం

- కాంగ్రెస్ నాయకుల్లారా... ఖబడ్దార్
- వరంగల్ జిల్లాలో పర్యటనలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- కాంగ్రెస్ ప్రభుత్వం నిప్పులు చెరిగిన ఎమ్మెల్సీ కవిత.

**హైదరాబాద్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వరంగల్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె ఓరుగల్లులోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడ ఆమె ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆమె ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆపై మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ..

తెలంగాణ ఉనికిని కోల్పోతున్న సమయంలో కేసీఆర్ పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంతో అందరినీ ఒక్క తాటికి పైకి తెచ్చి తెలంగాణ ను ఉనికి కాపాడాడన్నారు. 2001లో కేసీఆర్ పెట్టిన తెలంగాణ పార్టీ టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తిచేసుకుందని తెలిపారు. వరంగల్ గడ్డ అంటే ఉద్యమాల గడ్డని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని.. వరంగల్ లో సభ పడితే విదేశాల్లో ఉన్న వాళ్ళు కూడా వచ్చి మద్దతు తెలిపారని గుర్తు చేసారు.

ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లల్ని మోసం చేసిందని.. స్కూటీలు ఇస్తామని విద్యార్థులు మోసం చేసారని అన్నారు. అలాగే బంగారం ఇస్తామని చెప్పి మహిళలను మోసం చేసారని తెలిపారు. ఇలా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే మహిళలు సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. తెలంగాణ తలపై కాళేశ్వరం నిర్మించి రైతన్నకు మరోసారి ఇచ్చిన కేసీఆర్ కు మద్దతుగా రైతన్నలు పెద్ద ఎత్తున సభలో పాల్గొనలన్నారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీలో 12 మంది చనిపోతే ఒత్తిడి మేరకు మాత్రమే తెలంగాణ ఇచ్చిందని, ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ మళ్లీ మోసం చేస్తుంది కుట్రలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆ కుట్రలన్నిటిని పటాపంచలు చేయాలంటే ఈ సభను విజయవంతం చేయాలని ఆమె కోరారు.



కేసిఆర్ మహిళలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించే లాగా రిజర్వేషన్ తీసుకువచ్చిన ఘనత ఉందని, ఎల్కతుర్తి సభలో ప్రత్యేక మహిళా గ్యాలరీలను ఏర్పాటు చేస్తున్నమని, సభకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని అవ్విడా తెలిపారు. కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్.. ప్రజలకు నీ మోసం ఏంటో తెలిసిపోయిందని, 16 నెలల్లోనే మీరు ఏమి చేయలేరని తెలంగాణ ప్రజలకు తేలిపోయిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకుల్లారా అవాకలు చెవాకులు పేలుస్తున్నారు. మా సభలో పల్లీలు, బఠానీలు అమ్ముకునే అంత మంది కూడా మీరు ఉండరు. అవాకులు, చివాకులు పేలిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. రూపాంతరం చెందడం అనేది సర్వసాధారణం.. టీఆర్ఎస్ బీఆర్ఎస్ గా రూపాంతరం మాత్రమే చెందింది.. పార్టీ మారలేదని ఆవిడ మాట్లాడారు.

# కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తాం

**మొదటిపేజి తరువాయి**

పహల్గామ్ మృతులకు నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉందని.. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని మోడీ తెలిపారు. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయిందని.. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడని అన్నారు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయని తెలిపారు. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదని.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసంగా అభివర్ణించారు. పహల్గామ్ ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తామని హెచ్చరించారు. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నానని మోడీ ప్రకటించారు. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని ప్రధాని గట్టిగా హెచ్చరించారు.

# చౌకబారు రాజకీయాలు మానుకోండి

- కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్.

**హైదరాబాద్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాజాగా జరిగిన ఉగ్రదాడిపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ భద్రతా వ్యవస్థ వైఫల్యాన్ని చూపించేందుకు ప్రయత్నిస్తూ రాజకీయ లబ్ధి కోసం మాట్లాడుతుందన్నారాయన. కాంగ్రెస్ నేతలు CWC సమావేశంలో దాడి ఘటనను పొలిటికల్ ఈవెంట్‌లా మార్చే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. భద్రతా సమస్యపై అసత్య ప్రచారాలు చేసి ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు కాంగ్రెస్ పూనుకుంటోందని విమర్శించారు. కాగా, కాంగ్రెస్ పార్టీకి పాకిస్తాన్ పట్ల ఉన్న ప్రేమ కొత్తది కాదని, ఇప్పటికే మన రాష్ట్రానికి చెందిన కొందరు కాంగ్రెస్ నేతలు పాకిస్తాన్‌ను ప్రేమిస్తున్నారని అన్నారు. అలాంటి నేతలకు భారత భద్రతపై మాట్లాడే అర్హత లేదని ఆయన అన్నారు.

అలాగే కాంగ్రెస్ నేతలు హిందువులపై దాడులను నెపంగా చూపించి 'సాఫ్రాన్ టెర్రరిజం' అంటూ మాట్లాడినవాళ్లే.. ఇప్పుడేమిటో 'ఇస్లామిక్ టెర్రరిజం', 'జిహాదీ టెర్రరిజం' అనే పదాలను ఉపయోగించేందుకు కూడా భయపడుతున్నారని విమర్శించారు. రాబర్ట్ వాద్రా చేసిన వ్యాఖ్యలు ఉగ్రవాదాన్ని సమర్థించేలా ఉన్నాయని పేర్కొంటూ, కాంగ్రెస్ పార్టీ అతని వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కావాల్సినప్పుడు మాట్లాడే బీఆర్ఎస్ పార్టీ ఈ విషయంలో మాత్రం నోరు మెదపకపోవడమేమిటని ఆయన అన్నారు. మజ్లిస్ పార్టీకి మద్దతు ఇవ్వాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తుందా అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. ట్విట్టర్ లో చురుగ్గా ఉండే కేటీఆర్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్‌కు సహకరించారని అన్నారు. చివరగా కాంగ్రెస్ చౌకబారు రాజకీయాలు మానుకోవాలని, దేశ భద్రత వంటి సున్నిత అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదని ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు.

# "ఆ ప్రాజెక్టును ఆపండి"..

- గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు..
- తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ లేఖ
- లేఖలో గోదావరి - బనకచర్ల లింక్ విషయం ప్రస్తావన

**హైదరాబాద్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**

గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజనీర్ఇన్‌చీఫ్ (ఈఎన్సీ) లేఖ రాసింది. గోదావరి - బనకచర్ల లింక్ విషయంలో ఏపీ ముందుకెళ్లకుండా చూడాలని లేఖలో పేర్కొంది. ఎలాంటి అనుమతుల్లేకుండా ప్రాజెక్టు చేపడుతున్నారని గతంలో తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం తెలిపామని ఈఎన్సీ వెల్లడించింది. పనులు విభజన చట్టం, ట్రైబ్యునల్ అవార్డులకు విరుద్ధమని... తెలంగాణకు నష్టం జరుగుతుందన్న ఈఎన్సీ తెలిపింది.

ఈ నెల ఏడో తేదీన జరిగిన జీఆర్ఎంబీ సమావేశంలోనూ ఈ అంశాన్ని ప్రస్తావించామంది. ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆ రోజు జీఆర్ఎంబీ ఛైర్మన్, ఏపీ సభ్యులు సమాధానం ఇచ్చారని తెలిపింది. కానీ, మరుసటి రోజే గోదావరి - బనకచర్ల లింక్ కోసం ఏపీ ప్రభుత్వం జలహారతి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ ఈఎన్సీ పేర్కొంది. "ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించి ఏపీని నిలువరించాలి. పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతల పథకాలపై ఇందుకు సంబంధించిన ఎలాంటి టెండర్ల ప్రక్రియ చేపట్టవద్దు. కృష్ణా జలాలకు సంబంధించి ట్రైబ్యునల్ లో వాదనలు జరుగుతుండగా... జలాల మళ్లింపు కోసం ఉత్తర్వులు ఇవ్వరాదు. ఏపీ జారీ చేసిన జలహారతి కార్పోరేషన్ ఉత్తర్వులను నిలిపివేసేలా చూడాలి." అని తెలంగాణ ఈఎన్సీ లేఖలో స్పష్టం చేసింది.



# కాంగ్రెస్ పాలనలో పల్లె కన్నీరు

- పూర్తిగా గాడితప్పిన గ్రామస్వరాజ్యం
- పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం చేస్తున్న సీఎం రేవంత్
- ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికల్లేవ్
- కనీస వసతులకు దూరమైన పల్లెవాసులు
- కేసీఆర్ హయాంలో ప్రతీ పల్లెలో ప్రగతి పరుగులు
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**

పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమే కాదు.. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మగాంధీ కన్నకలలను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెల్లడించారు. 'ఇవాళ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటున్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టుగొమ్మలన్న... మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణంపోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన సందర్భమిది' అని తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. సమైక్యపాలనలో దశాబ్దాలపాటు దగాపడ్డ పల్లెలను.. దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం, అనితర సాధ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అభివర్ణించారు.

**కేసీఆర్ హయాంలో ప్రతీ పల్లెలో ప్రగతి**

సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివిల్లైందని మాజీ మంత్రి కేటీఆర్ గుర్తుచేసుకున్నారు. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారిందని కొనియాడారు. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని పరిస్థితి ఉందని చెప్పారు. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇళ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురుగు కాల్వల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం చూపామని అన్నారు. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతన లేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామస్వరాజ్యంలో ఓ స్వర్ణయుగమని తెలిపారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి గ్రామాన్ని మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చారని.. ఇది కేసీఆర్ విజన్ అని మాజీ మంత్రి కేటీఆర్ ఉద్ఘాటించారు.

**కాంగ్రెస్ పాలనలో కనీస వసతులు కరువు**

దేశంలో మూడు శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. నాడు పదేళ్లపాటు మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోందని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పిందని విమర్శించారు. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవని చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవని అన్నారు. గ్రామాల్లో కనీస వసతులు లేవన్నారు. పల్లెప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవని చెప్పారు. చివరికి పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు, మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదని అన్నారు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి కర్రుగాల్చి వాతపెడతారని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో వీసా గడువు తీరిన చాలా మంది బంగ్లా, పాక్ దేశస్థులు

- హైదరాబాద్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది
- వీసా గడువు తీరిన చాలా మంది ఉన్నారు
- వీరందరిని వెంటనే వెనక్కి పంపి వేయాలి
- వీరి ఏరివేతకు పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి

**హైదరాబాద్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**




హైదరాబాద్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ సూచించారు. వీసా గడువు తీరిన చాలా మంది బంగ్లా, పాక్ దేశస్థులు హైదరాబాద్‌లో ఉన్నారన్నారు. వీరందరిని వెంటనే వెనక్కి పంపి వేయాలని డిమాండ్ చేశారు. వీరి ఏరివేతకు పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ లో స్లీపర్ సెల్స్ ఉన్నారని గతంలో చాలా సందర్భాల్లో రుజువైందని.. స్లీపర్ సెల్స్ కు హైదరాబాద్ ఎంపీ మద్దతు ఉందని ఆరోపించారు.

దీంతో పాటు బీఆర్ఎస్ ఉత్సవాలపై కూడా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడారు. "బీఆర్ఎస్ ఏం సాధించిందని ఉత్సవాలు జరుపుతున్నారు? యువరాజుకి పట్టం కట్టేందుకు ఉత్సవాలు చేస్తున్నారా? బీర్ఆర్ఎస్ రూలింగ్ లోనే కాదు... ప్రతిపక్షంలో కూడా ఫెయిలైన పార్టీ. బీఆర్ఎస్ కు సేనాధిపతి తిరుగుబాటు తప్పదు. మిషన్ కోసం ఏర్పాటు చేసిన పార్టీ కమీషన్‌లు తీసుకుంది. నాలుగు కోట్ల మంది కొరకు పార్టీ అని ఒక్క కుటుంబానికే పరిమితం చేశారు. బీఆర్ఎస్‌కు ఉత్సవాలు జరుపుకునే అర్హత లేదు." అని మండిపడ్డారు.

# అప్పటి వరకు అరెస్ట్ చేయొద్దు"..

- పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో ఊరట..
- రూ. 50లక్షల ఇవ్వాలంటూ బెదిరించాడని..
- సుబేదారి పీఎస్‌లో నమోదైన కేసు
- కేసును కొట్టేయాలంటూ హైకోర్టు కౌశిక్ రెడ్డి
- అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశాలు





**హైదరాబాద్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**

పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది.. సుబేదారి పీఎస్‌లో నమోదైన కేసులో అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.. సోమవారం వరకు కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశించింది. దర్యాప్తు కొనసాగించొచ్చని, పోలీసులకు సహకరించాలని కౌశిక్ రెడ్డికి సూచించింది.. క్వారీ యజమాని మనోజ్‌ను 50లక్షల ఇవ్వాలంటూ బెదిరించాడని కౌశిక్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే. మనోజ్ భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు సుబేదారి పీఎస్‌లో కేసు నమోదైంది. కేసును కొట్టేయాలంటూ పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కక్ష్యల కారణంగానే కేసు నమోదు చేశారని కౌశిక్ రెడ్డి న్యాయవాది కోర్టులో వాదించారు..

27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు ఉన్నాయని న్యాయవాది కోర్టుకు తెలిపారు.. కమలాపూరం మండలం వంగపల్లిలో క్వారీ నిర్వహిస్తున్న మనోజ్.. 2023 అక్టోబర్25న 25లక్షల రూపాయలు కౌశిక్ రెడ్డికి మనోజ్ చెల్లించినట్లు వాంగ్మూలం ఉంది కదా అని పీపీని హైకోర్టు ప్రశ్నించింది.. బెదిరించడంతో రూ. 25లక్షలను కౌశిక్ రెడ్డికి మనోజ్ చెల్లించాడని పీపీ స్పష్టం చేశారు. ఇప్పుడు రూ. 50లక్షలు ఇవ్వాలని బెదిరించడంతో పీఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. 2023లో ఎందుకు ఫిర్యాదు చేయలేదని పీపీని హైకోర్టు ప్రశ్నించింది. కౌశిక్ రెడ్డిని తదుపరి విచారణ వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశిస్తూ 28వ తేదీకి విచారణ వాయిదా వేసింది.

# మియాపూర్‌లో నకిలీ డాక్టర్ బాగోతం..

- పిడియాట్రిషన్ అంటూ ఆసుపత్రిలో వైద్యం
- మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ తనిఖీల్లో బట్టబయలు
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం
- నెల రోజులు గోప్యంగా ఉంచినట్లు సమాచారం

**హైదరాబాద్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**



మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ డాక్టర్ బాగోతం బయటపడింది. పిడియాట్రిషన్ అంటూ ఆసుపత్రిలో వైద్యం నిర్వహించాడు నకిలీ డాక్టర్.. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ తనిఖీల్లో ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. మియాపూర్ అంకుర హాస్పిటల్‌లో డ్యూటీ డాక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. ఈ అంశాన్ని మియాపూర్ పోలీసులు నెల రోజులు గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. మీడియాకు ఎలాంటి సమాచారం ఇవ్వద్దని హాస్పిటల్ యాజమాన్యానికి సిబ్బందికి వార్నింగ్ ఇచ్చింది.

ఎలాంటి అర్హతల్లేకుండా 'వైద్యులు'గా చలామణి అవుతున్న ఎందరో.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కొందరు మరో అడుగు ముందుకేసి.. తమ వీడియోల్లో చెప్పినట్టు చేస్తే మీకు రక్తపోటు, మధుమేహం, ఇతర వ్యాధులు అనేవి లేకుండా పోతాయంటూ ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సప్‌ల ద్వారా ఆకర్షిస్తూ.. అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వారు చెప్పినవి పాటించడమే కాకుండా స్టేటస్ పెట్టుకొని ప్రచారం చేయడంతో మరికొందరు ప్రజలు.. నకిలీ వైద్యుల వలలో పడుతున్నారు. రాష్ట్రంలో నగరాలు, పల్లెలనే తేడాల్లేకుండా ఇలాంటివారు కోకొల్లలుగా పుట్టుకొస్తున్నారు. వీరికి వైద్య పట్టాలు లేకున్నా ఇంగ్లిషు వైద్యం, ఆయుర్వేదం, హోమియో డాక్టర్లమంటూ సామాజిక మాధ్యమాల ద్వారా అమాయకులను వంచిస్తున్నారని తెలంగాణ వైద్యమండలి వైద్యులు చెబుతున్నారు. అందుకే రోగులు వైద్యుల విషయంలో జాగ్రత్తలు పాటించాలి.

# మెట్రోలో బెట్టింగ్ ప్రమోషన్స్..

- మెట్రోరైలు ఎండీకి హైకోర్టు నోటీసులు
- మెట్రో రైల్లో బెట్టింగ్ ఆప్ ప్రమోషన్‌పై హైకోర్టులో పిల్
- పిల్ దాఖలు చేసిన అడ్వకేట్ నాగూర్ బాబు
- పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు

**హైదరాబాద్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**

మెట్రో రైలు లో బెట్టింగ్ ప్రమోషన్ పై హైకోర్టు విచారణ చేపట్టింది. మెట్రో రైల్లో బెట్టింగ్ ఆప్ ప్రమోషన్‌పై హైకోర్టులో పిల్ దాఖలైంది. అడ్వకేట్ నాగూర్ బాబు ఈ పిల్ దాఖలు చేశారు. హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ బోర్డ్ డైరెక్టర్స్ పై సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలని అందులో పేర్కొన్నారు. రోజుకి 5 లక్షల మంది ప్రయాణించే మెట్రో రైలులో ఐఏఎస్, ఐపీఎస్ లు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ గా ఎలా ప్రమోషన్ అనుమతిస్తున్నారని ప్రశ్నించారు.

హెచ్ఎంఆర్ఎల్ లేదా అనుబంధ సంస్థలు ఇల్లిగల్ బెట్టింగ్ అప్ ప్రమోట్ చేయడానికి ఎన్నికోట్ల ముడుపులు తీసుకొన్నారో ఈడీ దర్యాప్తు చేయాలని పిటిషనర్ కోరారు.. తెలంగాణ గేమింగ్ అమండమెంట్ యాక్ట్ 2017, అమల్లో ఉందని పిటిషనర్ కోర్టుకు తెలిపారు.. పిటిషన్‌పై విచారించి హైకోర్టు మెట్రో రైలు ఎండీకి నోటీసులు జారీ చేసింది..పూర్తివివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.





## భూ భారతి చట్టం అవగాహన సదస్సు

- ముఖ్య అతిథి గా పాల్గొన్న వైరా నియోజకవర్గం శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్.
- ఎన్నికల సమయంలో హామి ఇచ్చినట్లు గా ధరణి ని బంగాళాఖతంలో కలిపాం.
- నూతనంగా భూ భారతి చట్టం తీసుకు వచ్చాం-ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- పట్టాదారు పాసు పుస్తకంలో సర్వే నెంబర్ తో పాటు ల్యాండ్ మ్యాఫ్ భూ భారతి లో ఉంటుంది-కలెక్టర్ జితేష్ పాటిల్

**ఖమ్మం,ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట ప్రభుత్వం రైతుల హక్కులు భద్రపరుచుట కొరకు,రైతుల మేలు కోరకు ప్రతిష్టాత్మక తీసుకు వచ్చిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమం జూలురుపాడు మండలం,వెంగన్న పాలెం గ్రామం ఆర్యవైశ్య కళ్యాణం మండపంలో నిర్వహించగా బద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితిషే పాటిల్ తో కలిసి ముఖ్య అతిధిగా వైరా నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ పాల్గోన్నారు.ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ రైతులందరి హక్కులను భద్రపరి చేందుకు,రైతులకు మేలు చేసేందుకు రాష్ట ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి భట్టి విక్ర మార్క రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ,ఎన్నికల సమయంలో రైతులందరికి ధరణి బంగాళాఖతం లో కలిపి భూ భారతి చట్టం తీసుకు వచ్చామని,ఈ భూభారతి చట్టం రైతులందరి హక్కులను సుర క్షితంగా భద్రపరుచుతుంది అని, అనాధి కాలం నుండి సాగుచేసుకొంటూ పట్టాలు లేని వారందరి కి పట్టాలు ఇస్తామని,గతంలో మీ సేవ పాణి ద్వారా బ్యాంక్ లోన్లు ఇప్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని,విఆర్వో వ్యవస్థ తిసివేసి రైతులకు రెవిన్యూ కు మధ్య ఉన్న సంబంధాలు కేసిఆర్ తెంచి వెసారు అని,రైతులకు గుర్తు చేసి,నూతనంగా తీసుకు వస్తున్న భూ భారతి చట్టం ద్వారా రికార్డులో తప్పుల సవరణకు అవకాశం ఉంటుంది అని,ప ట్టాలో రైతు సర్వే నెంబర్ తో పాటు భూమి మ్యాప్ కుడా ఉండబోతుంది రైతులకు స్రష్టం చేసారు. ఈ అవగాహన కార్యక్రమంలో రెవిన్యూ శాఖ అధి కారులు,మండల రైతాంగం,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గోన్నారు.

## మీ ఊరిలో వేసిన రోడ్ ఎన్ని కోట్లో తెలుసా?

**ఆ వివరాలు ఈ యాప్‌లో ఉన్నాయ్ బాస్ తెలుసుకో!**

**తెలంగాణ బ్యూరో ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**




గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి వివరాలను ప్రతి ఒక్కరూ తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం మేరీ పంచాయత్ యాప్‌ను అందుబాటులోకి తీ సుకొచ్చింది. ఈ యాప్‌తో ఆదాయ, వ్యయాల విషయంలో పారదర్శకత పాటించే అవకాశం ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే నిధులను పాలకవర్గం ఎలా ఖర్చు చేస్తోందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఈ యాప్‌ను 2019 సం వత్సరంలోనే రూపొందించినా పలు కారణాలు, సాంకేతిక సమస్యలతో ప్రజలకు కొన్ని వివరా లను అందించలేకపోయింది మేరీ పంచాయత్ యాప్. ప్రస్తుతం ఈ యాప్ పూర్తి స్థాయిలో అం దుబాటులోకి వచ్చింది.

**అధికారులు, పాలకులను ప్రశ్నించే అధికారం**

రాష్ట్రంలోని ప్రతీ గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే నిధులతో అభి వృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటారు. ఆ నిధుల వినియోగానికి సంబంధించిన వివరాలు ఎప్పటి కప్పుడు మేరీ పంచాయత్ యాప్‌లో పొందుపర చాలని, తద్వారా గ్రామాల్లో పారదర్శక పాలన సాగుతుందని సంబంధిత అధికారులు అంటు న్నారు. నిధుల వివరాలు ఆన్‌లైన్‌లో ఉండడంతో గ్రామాల అభివృద్ధికి ఎలాంటి పనులను చేపడు తున్నారో ప్రతి ఒక్కరూ తెలుసుకునే అవకాశం ఉంటుంది. మేరీ పంచాయత్ యాప్‌లో వివరాల నమోదు టైంలోనే జీపీఆర్ఎస్ ద్వారా గుర్తించే అవకాశం ఉండడంతో, అక్కడి పనులకు కేటా యించిన నగదును ఇతర చోట్ల వినియోగించేం దుకు వీలు ఉండదు. పాలక వర్గాలు సైతం పొర పాట్లు చేయడానికి అవకాశం లేదు. అధికారులు, పాలకులు తప్పుడు నివేదికలు రూపొందిస్తే ప్రజ లకు ప్రశ్నించేందుకు వీలు ఉంటుంది.

గ్రామ సభల వివరాలు సైతం యాప్‌లో నిధులే కాదు సర్పంచి, కార్యదర్శి, గ్రామ కమిటీలు, ఆస్తులకు సంబంధించిన వివరాలు అన్నీ మేరీ పంచాయత్ యాప్ ద్వారా తెలు సుకోవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన నగదుతో ఏ పనికి ఎంత ఖర్చు చేశారు, ఆ పనులు ఏ దశలో ఉన్నాయనే వివరాలు యాప్‌లో నమోదై ఉంటాయి. ఆదాయ, వ్యయా లతో పాటు పంచాయతీలో నిర్వహించే గ్రామ సభల వివరాలు సైతం యాప్‌లో అందుబాటు లో ఉంటాయి.

యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోని స్మార్ట్ ఫోన్‌లో ఉండే ప్లేస్టోర్ యాప్‌లో 'మేరీ పంచాయతీ' పేరుతో సెర్చ్ చేయగానే వచ్చే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం లాగిన్ అవ్వాలి. ఆ వెంటనే ఆర్థిక సంవత్సరం, రాష్ట్రం, జిల్లా, మండలం, పంచాయతీ వివరాలు కనిపిస్తాయి. వాటిని శోధించడం ద్వారా మనకు కావలసిన సమాచారం పొందవచ్చు.

## పంచాయతీరాజ్ వ్యవస్థ, గ్రామీణ అభివృద్ధికి బలమైన కదలికఎంపీడీఓ గంగాధర్

**నిజామాబాద్,ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**ఆలూర్ మండల కేంద్రం లో జాతీయ పంచాయతీరాజ్ దినో త్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ గంగాధర్ మాట్లాడుతూ, పంచాయతీరాజ్ వ్యవస్థ భారత రాజ్యాంగంలో భాగంగా గ్రామీణ ప్రజలకు స్థానిక పరిపాలనలో భాగస్వామ్యం కల్పించే గొప్ప అవకాశాన్ని కలిగిం చిందని పేర్కొన్నారు.అదేవిధంగా గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారానికి,మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధి పనులకు పంచాయతీలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.గ్రామ ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతీ రూపకల్పన జరుగు తోంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజలింగం, కిషోర్,నవీన్,దినేష్,వం దన, నసీర్,శ్రీనివాస్,చంద్రశేఖర్, తరుణం,మహిళ లు తదితరులు పాలుగోన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి:సిఐటియు

**వలిగొండ,ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**

గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వలిగొండ శ్రీదేవి ఫంక్షన్ హాలులో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ వలిగొండ మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు కొండ నరసింహ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ మల్టీ పర్పస్ కార్మికులు కాకుండా ఇతర కార్మికులకు గత తొమ్మిది నెలల నుండి వేతనాలు రాక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, పంచాయతీ కార్యదర్శిలు కార్మికులు వేతనాలు చెక్కులు కొట్టి ట్రెజర్లు వేసిన చెక్కులు డ్రా కాకపోవడంతో ఇబ్బంది పడుతున్నార ని అన్నారు. వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని అన్నారు.ఒకటవ తేదీనే బ్యాంకు ద్వారా వేతనాలు ఇస్తామని చెప్పి మాట మార్చిందని మోసం చేసిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయ తీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్,యూనియన్ మండల నాయకులు ఎడవెల్లి ఎల్లమయ్య,రాములు, మధు,శ్రీ ను,సత్తయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ రహదారి నిర్మాణ పనులు సకాలంలో చేపట్టాలి.

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
- జాతీయ రహదారి నిర్మాణం పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్.

**మంథని,పెద్దపల్లి బ్యూరో,ఏప్రిల్24(ప్రజాక్షేత్రం):**వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణ పనులను సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి సి.ఎన్.జి పనులను క్షేత్రస్థాయి లో పరిశీలించి మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు.వరంగల్ మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం పనులు సకాలంలో చేపట్టి పూర్తి చేయాలని అన్నారు.జాతీయ రహదారికి సంబంధించి భూసే కరణ పనులు పూర్తి చేశామని,పెండింగ్ చెలింపులు ఎక్కడైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం మంథనిలో నూతనంగా 50 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ఎంపిక చేసిన స్థలంలో ఉన్న పాత డీఈ ఇరిగేషన్ కార్యాలయము,ఇతర కార్యాలయాలు,అనువైన చోటికి తరలించే పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణానికి భూమి త్వరగా అందించా లని అధికారులకు తెలిపారు.పాత డీఈ ఇరిగేషన్ కార్యాలయాన్ని మరో చోటుకి తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొ న్నారు.



## పెట్రోల్, డీజిల్ కార్ల ధరలకే ఇక ఎలక్ట్రిక్ వెహికల్స్! ఐదు నిమిషాల చార్జింగ్‌తో 520 కి.మీ. ప్రయాణం!

- ఆటో పరిశ్రమలో బ్యాటరీ విప్లవం
- తక్కువ ధరకే బ్యాటరీ తయారు చేసే సాంకేతికత
- ఆవిష్కరించిన చైనా కంపెనీ సీఏటీఎల్

**హైదరాబాద్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**ఎలక్ట్రి క్ వాహనాలకు బ్యాటరీల సరఫరాలో అతిపెద్ద కంపెనీ.. ఆటోమొబైల్ పరిశ్రమ అడ్డంకులన్నిం టినీ అధిగమించి దూసుకుపోయే ఆవిష్కరణను ప్రకటించింది. తేలికపాటి, తక్కువ ధరకు లభ్య మయ్యే, వేగంగా చార్జ్ అయ్యే, చలికి తక్కువ నిరో ధకత కలిగిన బ్యాటరీల తయారీకి తమ పురోగతి అవకాశం కల్పిస్తుందని చైనాకు చెందిన బ్యా టరీల తయారీ సంస్థ సీఏటీఎల్ సోమవారం ప్రకటించింది. వీటన్నింటితోపాటు మైలేజీ కూడా గణనీయంగా పెరుతుందని తెలిపింది. ఇక గంటల కొద్దీ చార్జింగ్ పెట్టుకోవాల్సిన అవసరం లేదని, తమ సాంకేతిక పరిజ్ఞానంతో ఐదు నిమిషాల చార్జింగ్‌తోనే 520 కిలోమీటర్ల దూరం ప్రయాణించే అవకాశం ఈవీకి కలుగు తుందని వెల్లడించింది. అయితే.. ఈ పరిజ్ఞానం అందుబాటులోకి రావడానికి కొన్ని సంవత్సరా లు పడుతుందని భావిస్తున్నారు. ఒక్కసారి ఈ పరిజ్ఞానం అందుబాటులోకి వస్తే.. పెట్రోల్, డీజిల్ వంటి కార్ల ధరకు పోటీగా తక్కువలోనే ఈవీలు లభిస్తాయి. ప్రపంచంలోని ఈవీలకు అవసరమైన బ్యాటరీలలో మూడో వంతు బ్యాట రీలు ఈ పరిజ్ఞానాన్ని డెవలప్ చేసిన సీఏటీఎల్ ప్రస్తుతం తయారు చేస్తున్నదని ది టైమ్స్ పేర్కొన్న ది. టెస్లా సహా ప్రపంచ అతిపెద్ద ఈవీల తయారీ సంస్థలకు ఈ సంస్థే బ్యాటరీలను అందిస్తున్నది. షాంఘై ఆటోషో సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో టీఏటీఎల్ కంపెనీ ఈ కొత్త బ్యాటరీ గురించి వివరించింది. కారులోపల ఇమిడ్చే ఒకే పెద్ద బ్యాటరీకి బదులుగా ఆగ్జిలరీ బ్యాటరీలను తమ సాంకేతిక పరిజ్ఞానం ఉపయో గిస్తుందని పేర్కొంది. ప్రస్తుతం ఎక్కువ ఈవీలకు ఇటువంటి సింగిల్ బ్యాటరీలను ఉపయోగిస్తు న్నారు. ఈ బ్యాటరీలో తక్కువ గ్రాఫైట్‌ను (నల్లసీ సం) వాడుతారు. నల్లసీసం ఎక్కువగా వాడటం వల్లే బ్యాటరీ ఖర్చు అధికంగా ఉంటున్నది. ఎల క్ట్రిక్ వాహనాల ఖర్చులో దాని బ్యాటరీకి అయ్యేదే మూడింట ఒక వంతుగా ఉంటున్నది. రెండు లేదా మూడు సంవత్సరాల వ్యవధిలో లేదంటే అంతకు ముందే కొత్త బ్యాటరీ సాంకేతికత అందుబాటులోకి వస్తుందని సీఏటీఎల్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కో ప్రెసిడెంట్ ఔయాంగ్ చుయింగ్ తెలిపారు. ఈ కొత్త బ్యాటరీలను ఏ ఈవీ సంస్థ తొలిసారి ఉపయోగిస్తుందనే విష యాన్ని మాత్రం ఆయన వివరించలేదు. చైనాకు చెందిన బీవైడీ ఇటీవల మార్చిలో కొత్త చార్జింగ్ సి స్టమ్‌ను ఆవిష్కరించింది. దీనితో ఐదు నిమిషాల చార్జింగ్‌తో 470 కిలోమీటర్లు ప్రయణించవచ్చు. బీవైడీ కంపెనీ టెస్లాకు చైనాలో ప్రధాన ప్రత్యర్థిగా ఉన్నది. సీఏటీఎల్‌కు కూడా అతిపెద్ద ప్రత్యర్థిగా ఉన్నది. అయితే.. టీఏటీఎల్‌కు సొంతగా కార్ల తయారీ పరిశ్రమ లేదు.

## రైతు శ్రేయస్సు కోసమే భూ భారతి చట్టం.




**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్ర నగర్, ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**రై తుల శ్రేయస్సు కోసమే భూభారతి చట్టం లక్ష్యంగా తయారు చేశారని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి ప్రకాష్‌గౌడ్ అన్నారు. గురువారం నాడు రాజేంద్ర నగర్ నియోజకవర్గం గండిపేట్ మండలం ఖానాపూర్ రైతు వేదిక ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూమి హక్కుల రికార్డ్ భూ భారతి చట్టం పై అవగాహన సద స్సులో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ...... పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఉండాలన్నదే భూభారతి చట్టం లక్ష్యంగా తయారు చేశారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. పారదర్శకత జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తా రని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజులలోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమే టిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుం దన్నారు. ఈ గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, పిఎసిసి చైర్మన్ కృష్ణ, ఖానాపూర్ మాజీ సర్పంచ్ రామేశ్వరం నరసింహ, మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గండయ్య, ఆర్డీవో, ఎమ్మార్వో, ప్రభుత్వ ఉన్నత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా అధికారుల పర్యటనలో మండల అధికారుల రహస్యమెందుకు?

**మీడియాకు సమాచారం ఇవ్వడానికి అధికారులకు ఇబ్బంది ఎందుకు?**

**కొండాపూర్,ఏప్రిల్ 24 (ప్రజాక్షేత్రం):**పం చాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఏర్పాటు చేసిన గ్రామసకు సభకు హాజరైన జిల్లా పంచాయతీ లో అధికారులు డి పి ఓ సాయిబాబా డి ఎల్ పి ఓ అనిత లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ వ్యవస్థ చాలా పటిష్టమైన వ్యవస్థాని దేశాభివృద్ధికి పల్లెలే పట్టుకొ మ్మలని గాంధీజీ ఆనాడే గ్రామీణ వ్యవస్థ గురించి తెలిపారు అన్నారు. ప్రత్యేక అధికారుల పాలన కొ నసాగుతున్న సందర్భంగా గ్రామాలలో త్రాగునీటి, వీధిలైట్లు,మురుగు కాలువలు, గ్రామపంచాయతీ మౌలిక మల్లయ్య సదుపాయాలు, పచ్చదనం పరిశు భ్రత వంటివి పాటించాలని గ్రామాలలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు.

కొండాపూర్ మండలంలో జిల్లా అధికారులు పర్యటించిన స్థానిక అధికారులు మీడియాకు సమాచారం ఇవ్వకుండా ఉండడానికి గల కారణాలు ఏంటో దాని వెనకాల ఉన్న రహస్యం ఏమిటి స్థానిక మండల అధికారిలకే తెలియాలి జిల్లా అధికారులు ఎక్కడ పర్యటించిన కనీసం సమాచారం ఇవ్వకుండా నిల్వక్షం వహించడం పట్ల అంతర్యం ఏమిటో వారికే తెలియాలి.మీడియాకు సమాచారం ఇవ్వకుండా ఉన్న మండల అధికారుల పై జిల్లా అధికారులతో చర్యలు తీసుకోవాలి.



## పదవ తరగతి ఫలితాలలో మెరిసిన అనన్య విద్యా సంస్థల విద్యార్థులు

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 24 (ప్రజాక్షేత్రం):**

లింగపాలెం మండల పరిధిలోని ధర్మాజీగూ డెం గ్రామంలో అనన్య విద్యాసంస్థల విద్యార్థులు 202425 విద్యాసంవత్సరం లో పదవ తరగతి ఉత్తీర్ణత లో అత్యధిక మార్కులతో విజయాభేరి మోగించారు.600 ల మార్కులకు దేవినేని చంద్ర కౌశిక్ 589 మార్కులు , తాళ్లూరి జస్విత రెడ్డి 579 మార్కులు,చీదరాల రమ్య శ్రీ 575 మార్కులు మరియు 40 మంది విద్యార్థులకు పైగా 500 మార్కులు సాధించారు. నూటికి నూరు శాతం పాస్ పర్సెంటేజ్ తో అనన్య స్కూల్ లింగపాలెం మండలం లోనే అత్యధిక మార్కులతో సత్తా చాటారు.






## రామ మందిరానికి మోటర్ పంపు అందజేసిన స్నేహ యూత్

**నిజామాబాద్,ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**

సీతారాముల ఆలయం నిర్మాణ పనులు ప్రారంభించినట్లు గ్రామ అభివృద్ధి కమిటీ పేర్కొంది. ఆలూర్ మండలం కల్లెడి గ్రామంలో గత కొన్ని రోజుల ముందు స్వయంభుగా వెలిసినటువంటి ఏకశిల సీతారాముల నిర్మాణానికి స్నేహ యూత్ తరఫున మోటర్ పంపును గురువారం గ్రామ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ మందిరానికి మా వంతుగా మోటర్ పంపును అందజేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు రాజు,వినోద్,పుంజు మనీష్,గంగారం,రంజిత్,రాజేష్,రాకేష్,భరత్, సుధీర్,అనిల్,ప్రళయతేజ్,నవీన్,నరేందర్,రాజేశ్వర్,సతీష్,రవి,శేఖర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మేడేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం..

**ఖమ్మం,ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో పార్టీ వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీన భారీ బహిరంగ సభ జరుగుతుందని,ఈ సభకు ముదిగొండ మండలంలోని ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని మాజీ జిల్లా పరిషత్తు చైర్మన్ లింగాల కమలరాజు, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు గురువారం పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని మేడేపల్లి గ్రామంలోని సామినేని హరిప్రసాద్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు .ఈ సమావేశానికి వచ్చే నాయకులకు,కార్యకర్తలకు వాహనాలు ఏర్పాట్లు,భోజన వసతులపై చర్చించారు.ఈ సమావేశాన్ని కేసీఆర్ కనివిని ఎరిగిన రీతిలో నిర్వహిస్తున్నట్లు యావత్తు రాష్ట్ర మొత్తం ఈ సభకు ఎదురు చూస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి భారీఎత్తున బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తరలి వస్తున్నారని అలాగే మన మండలం నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి,కార్యదర్శి గడ్డం వెంకట్,మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్,మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పోట్ల ప్రసాద్ బీసీ సెల్ అధ్యక్షులు తోట ధర్మారావు, ఆనంతరాములు,కొత్తపల్లి నాగార్జున, బిక్షం,శంకర్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ ఇప్పటికైనా ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పండి

**టి యు జెఎసిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్**




**వలిగొండ,ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడి త్యాగాలు చేసిన ఉద్యమకారులను గతంలో మర్చిపోయిన మాట వాస్తవమేనని,కానీ వారిని గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని కెసిఆర్ వరంగల్లో 27 వ తారీకున,జరిగే ప్లీనరీలో ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు.ఉద్యమకారుల త్యాగాలతో అధికారంలోనికి వచ్చిన కేసీఆర్ ఉద్యమకారులను అమరులను 10 సంవత్సరముల కాలంలో అనేక రకాలుగా అవమానాలు గురి చేశారని,అలాంటి తప్పిదం మళ్లీ జరగనివ్వమని బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే వెంటనే నెలరోజులో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటిస్తే, అధికారంలోకి వస్తుండొచ్చు మళ్ళీ ఆయన మరిచి ఉద్యమకారుల గురించి ప్రకటన చేయకపోతే,మరో 20 సంవత్సరాలు అయినా అధికారంలోకి రావడం కలలాగానే మిగిలిపోతుందని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి ఇంటికి సాగనంపింది కూడా ఉద్యమకారులే అనే సంగతి గుర్తుంచుకోవాలని అన్నారు.ఇప్పటికైనా ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యం చేసినందుకు తప్పును ఒప్పుకోవాలని అన్నారు.

## పలు శుభకార్యాలకు ముఖ్యఅతిథిగా హాజరైన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్.

**ఖమ్మం,ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**

కామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన చల్లా రవీందర్ కళావతి కుమారుడు కార్తీక్ చిత్రలేఖల ఆదర్శ వివాహం స్థానిక శివాలయం లో జరగగా వివాహ విందు కార్యక్రమంలో మరియు మరియు కామేపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు దొడ్డిగర్ల సుందరం మరియమ్మ దంపతుల కూతురు చి.మానస వివాహ నిశ్చితార్థ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తో పాటు పండితాపురం గ్రామానికి చెందిన కొజ్జా నాగులు మంగమ్మల కుమారుడైన వీరబాబు మహేశ్వరిల వివాహం బుధవారం నాడు జరగగా గురువారం రోజు జరిగిన వివాహ రిసెప్షన్ లో మరియు కొత్తలింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన దారణ లక్ష్మీనారాయణ పద్మల కుమారుడు చి. సాధ్వి, చి. రాజశ్రీ లకు జరిగిన వోణి, పంచ కట్టు వేడుకలలో మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డిపాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి కలకాలం చల్లగా ఉండాలని, పంచ కట్టు వేడుక జరుపుకున్న చిరంజీవు లకు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి సత్యం,రాం రెడ్డి జగన్నాథ్ రెడ్డి నల్లమోతు లక్ష్మయ్య భూక్య నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాదు చిలమర్తి ఉపేందర్, రామచంద్రు,బత్తుల వీరబాబు, మొగిలి శ్రీను,బండి నాగరాజు, జన్నారపు లింగయ్య మంజల రామకృష్ణ,బత్తుల రాంబాబు, బావ్ సింగ్,రమేష్ సొందు, గుగులోతు మంజ గుగులోతు కిషన్ గుగులోతు పంతులు, బానోతు తులిశ్య, గుగులోతు లచ్చిరాం,గుగులోతు రవి,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం పకడ్బందీగా అమలు : కలెక్టర్ నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రజాక్షేత్రం):**



భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. గురువారం, రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో భూభారత్ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గతంలో ధరణి, సమస్యల వల్ల ఎంతో మంది ఇబ్బందులు పడ్డారని, నేడు అలా కాకుండా పకడ్బందీగా ప్రభుత్వం అమలు చేసిందన్నారు. భూమి పట్టా మార్పిడిలో, ఇబ్బందులు ఏర్పడ్డ తిరిగి మార్పిడి చేసేందుకు పట్టా పొందిన రైతు చేతిలోనే ఉంటుందన్నారు. పట్టా మారిపిడిలో సమస్య తలెత్తుతే ఆర్డిఓ ను సంప్రదించాలన కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించవలసి ఉంటుందన్నారు. గతంలో ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ రైతులు, తిరిగారని, నేడు సమస్య గ్రామంలోనే పరిష్కారం అవుతుందన్నారు. ధరణి సమస్యతో చాలామంది రైతులు ఇబ్బందులు పడ్డారని కలెక్టర్ నారాయణరెడ్డి రైతులకు వివరించారు. కొంతమంది రైతులు కోర్టును సంప్రదించి, పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ భూ భారతిలో పొందపరచిన అంశాలను రైతుల వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ మాట్లాడుతూ భూ భారతి చట్టం జూన్ 2 నాటికి రాష్ట్రమంతా అమలు కానుందని ఆమె రైతులను ఉద్దేశించి గుర్తు చేశారు. అనంతరం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసుదన్ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పకడ్బందీగా రైతులను దృష్టి లో ఉంచుకొని ఈ భూ భారతి, చట్టం, తేవడం, పేద ప్రజలకు ఎంతో మేలు చేశారని ఆయన కొనియాడారు, రాబోయేది మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమేనని బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే రైతులు అనేక కష్టాలు కు గురవుతారని ఆయన పేర్కొన్నారు. సర్దానగర్ మార్కెట్ చైర్మన్ పీసరిసురేందర్ రెడ్డి, సర్దార్ నగర్, పాలకవర్గం సభ్యులు, గుడిమల్కాపూర్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, షాబాద్ మాజీ సర్పంచ్ తమ్మలి రవీందర్, షాబాద్ మండల మాజీ సర్పంచులు గ్రామ సెక్రటరీలు, షాబాద్ మండల తాసిల్దార్ అన్వర్ రెవెన్యూ సిబ్బంది, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎల్.ఐ.సి బిల్డింగ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద విశాఖ నగర జనసేన పార్టీ ఆధ్వర్యంలో కన్నీటి నివాళి..

- **ఉగ్రదాడిలో హతమైన పర్యాటకులకు ప్రగాఢ సానుభూతి**
- **చంద్రమౌళి చిత్రంపటం తో నల్ల రిబ్బన్లు ధరించి మౌన ప్రదర్శన**
- **పాకిస్తాన్ యొక్క పిరికిపంద చర్య గా వర్ణించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

**విశాఖపట్నం,ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం ):**జనసేన అధినేత,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు సంతాప దినాలులో భాగంగా విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు,దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మౌన నిరసన కార్యక్రమం ఎల్.ఐ.సి బిల్డింగ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు,ఎమ్మెల్యే లు, వివిధ నియోజవర్గ ఇన్చార్జి లు,పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లు,ఉత్తరాంధ్ర జిల్లాల కో ఆర్డినేటర్ లు,జిల్లా నాయకులు,గ్రేటర్ విశాఖ కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్ లు ,వార్డ్ అధ్యక్షులు,వివిధ విభాగాల అధ్యక్షులు,వీర మహిళలకు,పార్టీ కార్యకర్తలు, జన సైనికులు,కూటమి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం,ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం ):జనసేన అధినేత,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు సంతాప దినాలులో భాగంగా విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు,దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మౌన నిరసన కార్యక్రమం ఎల్.ఐ.సి బిల్డింగ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు,ఎమ్మెల్యే లు, వివిధ నియోజవర్గ ఇన్చార్జి లు,పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లు,ఉత్తరాంధ్ర జిల్లాల కో ఆర్డినేటర్ లు,జిల్లా నాయకులు,గ్రేటర్ విశాఖ కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్ లు ,వార్డ్ అధ్యక్షులు,వివిధ విభాగాల అధ్యక్షులు, వీర మహిళలకు,పార్టీ కార్యకర్తలు, జన సైనికులు, కూటమి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## అందరికి గుర్తు ఉండిపోయే "సారంగపాణి జాతకం" చిత్రం

- **కోర్టు తరహాలోనే ఈ సినిమా హిట్ అవుతుంది**
- **హీరో ప్రియదర్శి**

**విశాఖపట్నం,ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**"సారంగపాణి జాతకం"లో నేను చేసిన పాత్ర, ఈ చిత్రం అందరికీ నచ్చుతాయని హీరో ప్రియదర్శి అన్నారు.ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో ప్రియదర్శి,రూపా కొడువాయూర్ జంటగా నటించిన చిత్రం 'సారంగపాణి జాతకం'. శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 25న రిలీజ్ కానున్న నేపథ్యంలో సారంగపాణి జాతకం చిత్ర యూనిట్ విశాఖలో సందడి చేసింది. జగదాంబ వద్ద గల ఒక హోటల్లో జరిగిన సమావేశంలో హీరో ప్రియదర్శి మాట్లాడుతూ నేను నటించిన 'మల్లేశం', 'బలగం', 'కోర్ట్' సినిమాల తరహా భావోద్వేగాలతో సాగే ఓ సాధారణ వ్యక్తి కథే 'సారంగపాణి జాతకం" అన్నారు.ఇంద్రగంటిగారితో ఒక ఫొటో దిగితే చాలనుకునేవాణ్ణి. అలాంటిది ఆయనే నన్ను పిలిచి, 'సారంగపాణి జాతకం' కథ చెప్పారు.ఆయనతో నా ఫస్ట్ డే షూటింగ్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది అన్నారు. ఈ చిత్రం కోసం ఇంద్రగంటిగారే ఎక్కువగా కష్టపడ్డారు.నేను ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ఆయన చెప్పింది చెప్పినట్టుగా చేశానంతే. ఇంతవరకు నేనెక్కువగా తెలంగాణ మాండలికం మాట్లాడాను. కానీ,ఈ సినిమాలో ఆంధ్ర యాసలో మాట్లాడాను అన్నారు.అనంతరం హీరోయిన్ రూపా కొడువాయూర్ మాట్లాడుతూ కచ్చితంగా అందరిని ఈ సినిమా ఆకట్టుకుంటుంది అన్నారు ఆద్యంతం హాస్యంతో పాటు ప్రతి సన్నివేశం ప్రతి ప్రేక్షకుల్ని అలరిస్తుంది అన్నారు.దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ విశాఖ అంటే తనకు ఇష్టమైన ప్రాంతం అన్నారు.అష్ట చమ్మ చిత్రం విశాఖలో షూటింగ్ చేసి నాని ని హీరోగా వ పరిచయం చేసి విశాఖ ద్వారానే ఆ చిత్ర ప్రమోషన్ చేసాం అని ఇన్నాళ్లు మరల మంచి కథతో అందరూ ఇష్ట పడే హాస్యంతో ఈ చిత్రం ద్వారా ముందుకు వచ్చాము అన్నారు. అదే సెంటిమెంట్ తో విశాఖలో ప్రమోషన్ చేసాం అన్నారు.విశాఖలోని ప్రీమియర్ షో లు కూడా వేస్తున్నాం అన్నారు.




## దశదినకర్మకు హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.

**ముత్తారం,ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**

ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పింగిలి రవీందర్ రెడ్డి వాళ్ళ నానమ్మ పింగిలి కాంతమ్మ ఇటీవల మృతిచేందగా వారి దశదినకర్మకు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ హాజరై నివాళులర్పించాడు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపాడు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్,ఆకోజు అశోక్,మారుపాక మధుకర్,దొడ్ల మల్లయ్య,శీల రాజయ్య,మెట్టు రాజేశం,మెట్టు మధునయ్య తదితరులు ఉన్నారు.



## తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు:తాసిల్దార్ బి.అశోక్.

**కొండాపూర్,ఏప్రిల్ 24 (ప్రజాక్షేత్రం):**

కొండాపూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ బి.అశోక్ కార్యాలయానికి వచ్చే ప్రజల దాహం తీర్చడానికి వేసవి కాలంలో ఎండ బారి నుంచి ప్రజలు తమకు తాముగా రక్షించుకోవాలని డాక్టర్లు చెప్పే సూచనలు పాటించాలని,అ త్యవసర సమయాల్లో మాత్రమే బయటికి వెళ్లాలని, బయటికి వెళ్లేటప్పుడు ఒక టవలు లేదా గొడుగును వాడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్,డిప్యూటీ తాసిల్దార్, కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి,రెవెన్యూ సిబ్బంది రమేష్, రవికాంత్,ఆంజనేయులు, శమ,సరిత తదితరులు పాల్గొన్నారు




## ఈ నెల 28 న నల్గొండ లో మహనీయుల పూలే అంబేద్కర్ జన జాతర సభ జయప్రదం చేయాలి

**కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్**

**గట్టుపల్,ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అణిచివేత ఆధిపత్యం పై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఏప్రిల్ 28 న సాయంత్రం 4 గంటలకు నల్గొండ లోని పెద్ద గడియారం సెంటర్ లో జరుగు పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహించటంతో పాటు కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు చేపట్టాలని రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్ పిలుపునిచ్చారు.

గురువారం గట్టుపల్ మండలం తెరట్ పల్లి గ్రామం, కె వి పి ఎస్ మరియు సామాజిక ప్రజా సంఘాల పాల్గొని మహనీయుల పూలె అంబేద్కర్ జన జాతర సభ పోస్టర్,కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల వివక్ష ఆదిపత్యానికి వ్యతిరేకంగా కెవిపిఎస్ గత కొన్ని సంవత్సరాలుగా పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తుందన్నారు. మను ధర్మశాస్త్రం పేరుతో వేల సంవత్సరాలుగా దేశంలో మెజారిటీ ప్రజలను అణిచివేశారని చెప్పారు. నేడు ఆ భావజాలంతో దేశాన్ని ఏలుతున్న మనువాద పాలకులు వారి విధానాలు హిందూ మతంలోని మెజారిటీ ప్రజలను అణిచివేయటానికి అవమానించటానికి ఉపయోగపడుతున్నాయన్నారు.ధరలు పెంచడం నిరుద్యోగాన్ని పెంచడం ఆర్థిక అసమానతలు పెంచడం వంటి దుష్ట విధానాలను ప్రజలకు అర్థం కాకుండా నిత్యం మతం మత్తులో ముంచుతుందనివారు విమర్శించారు.దేశవ్యాప్తంగా లక్షలాది బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా దళిత గిరిజనుల ఉపాధి ఎలా మెరుగుపడుతుందన్నారు.

దేశంలో దళితులపై 300 రెట్లు దౌర్జన్యాలు పెరిగాయన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన నేతలు వారి మనువాద దుష్ట విధానాలతో దేశాన్ని పరిపాలిస్తు రాజ్యాంగాన్ని తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు. పూలే అంబేద్కర్ ఆశయాలకు తిలోదకాలు ఇస్తూ దేశంలో క్యాపిటలిస్టుల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని అన్నారు. జ్యోతిబాపూలే అంబేద్కర్ ఆశయాలను నేటి తరంలోకి విస్తృతంగా తీసుకెళ్లే క్రమంలో రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను ప్రభుత్వ రంగ సంస్థలను సామాజిక న్యాయాన్ని సాధించడానికి పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రంలో కులవివక్ష అంటరానితనం ఎక్కడ ఉన్న ప్రతిఘటించి పోరాడుదామని అన్నారు. ప్రజలు పౌర సమాజం కుల వివక్షను పారద్రోలాలని జిల్లాలో కులవివక్షపై ప్రత్యక్షంగా ప్రతిఘటన చేపడుతామని చెప్పారు. 28న సాయంత్రం 4 గంటలకు పెద్ద గడియారం సెంటర్ లో జరిగే జన జాతరలో " ప్రొఫెసర్ చింతకింది కాశీం మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి బహుజన యుద్దానౌక ఏపూరి సోమన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పేట్ల స్కైలాబ్ బాబు

తెలుగు అధ్యాపకురాలు అనిత మరియు సామాజిక ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.కళాకారులచే అట పాట మాట కార్యక్రమాలు, డప్పు లు కోలాటం ఇతర సంస్కృత కార్యక్రమం లు వుంటాయని అన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు పుర ప్రముఖులు కవులు కళాకారులూ మేధావులు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ పోస్టర్ కరపత్రల ఆవిష్కరణలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీ నర్ తలారి సాయిలు,బొట్టరవి, ఎఫ్ఎసిఎస్ డైరెక్టర్ అచ్చినా శ్రీనివాసులు,వల్లూరు రాజు, బిజిలి శివ,వల్లూరి నరేష్, అచ్చిన రాములు,పబ్బు లింగస్వామి,కట్ట స్వామి,కట్ట యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# నేడు పెద్దమందడిలో పాడి పరిశ్రమ పై రైతులకు అవగాహన సదస్సు

**గట్టు ధనుంజయ్ మొజర్ల అముల్ పాలు ప్రొప్రైటర్**




**పెద్దమందడి, ఏప్రిల్ 25(ప్రజాక్షేత్రం):**పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర నేడు మొజర్ల అముల్ పాలు ప్రొప్రైటర్ గట్టు ధనుంజయ్ ఆధ్వర్యంలో రైతులకు, పాల ఉత్పత్తిదారులకు, పశు పోషణ పై రైతులకు డీసీసీబీ, ఎస్బిఐ, టీజీబీ, యూనియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ల సహకారంతో నేడు పెద్దమందడి రైతు వేదిక దగ్గర ఉదయం 10 కి సాబార్ డైరీ పాల ఉత్పత్తుల పై రైతులకు అవగాహన నిర్వహించడం జరుగుతుంది. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా కె.వి.ఎన్ రెడ్డి వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు రానున్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధి పరుచుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న యంత్రోపకరణాల లబ్ధిని గురించి, వాటి లాభాల ద్వారా లబ్ధి పొందేందుకు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగును.కావున వివిధ గ్రామాల పశు పోషణ రైతులు మరియు డైరీ ఫామ్ ఏజెంట్లు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ప్రొఫెటర్ గట్టు ధనుంజయ్ ఓ ప్రకటనలో తెలిపారు.

# ప్రియుడితో కలిసి మొగుడికి చెక్..!

- అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని హత్య
- హత్య కేసును చేదించిన షాద్ నగర్ పోలీసులు
- ప్రియుడుతో కలిసి భర్తను హతమార్చి డ్రామా
- షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ సిహెచ్ రంగస్వామి
- ఇద్దరు అరెస్ట్ - ఆటో, వేట కొడవలి సీజ్
- రిమాండ్ కు తరలింపు

**షాద్ నగర్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):** తమ అక్రమ సంబంధానికి అడ్డు తగులుతున్నాడని సొంత భర్తనే ప్రియుడితో కలిసి దారుణంగా హత్య చేసిన సంఘటన సంచలనం రేకెత్తించింది. భర్తను హతమార్చి చివరకు తానే పోలీసులకు కనిపించడం లేదని ఫిర్యాదు చేసి పోలీసులకు సైతం ట్విస్ట్ ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎన్ సిహెచ్ రంగస్వామి తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి

**భర్తను హత్య చేసి పోలీసులకు ఫిర్యాదు**

ఫరూక్ నగర్ మండలం చిన్న చిల్కమర్రి గ్రామానికి చెందిన ముద్దునోళ్ల ఎరుకలి మౌనిక తన భర్త ఎరుకలి యాదయ్య (32) గత ఫిబ్రవరి 19వ తేదీన కనిపించకుండా పోయాడని షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో మౌనిక ఫిర్యాదు చేసింది. పట్టణ విజయ్ కుమార్ ఎఫ్ఐఆర్ నెంబర్ 205/2025 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**అక్రమ సంబంధం నేపథ్యంలో..**

కేసు నమోదు చేసుకున్న పోలీసులు శంషాబాద్ అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, స్థానిక ఏసిపి సిహెచ్ రంగస్వామి ఆధ్వర్యంలో పట్టణ సీఐ విజయ్ కుమార్ ఎస్సైసుశీల, హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్, సిబ్బంది సువర్ణ నరేందర్ రాజేష్ కరుణాకర్ ల బృందం ఈ కేసులో విచారణ మొదలుపెట్టినట్లు ఎసిపి రంగస్వామి తెలిపారు. అయితే ఈ కేసులో ఎరుకలి మౌనికకు ఫరూక్ నగర్ మండలం కందివనం గ్రామానికి చెందిన ఎరుకలి అశోక్ (ఆటో డ్రైవర్) తో అక్రమ సంబంధం సాగుతోంది. 8 సంవత్సరాల క్రితం ఎరుకలి మౌనికతో యాదయ్యకు వివాహం జరిగింది. మృతుడికి ఇద్దరు పిల్లలు. మృతుడు కూలి పని చేసుకుంటూ వచ్చిన డబ్బులతో మందు తాగుతూ ఇంటి అవసరాలకు డబ్బులు ఇవ్వకుండా సంసారం విషయంలో ఎరుకలి మౌనికకు తరచు గొడవ జరిగేది. చిలకమర్రి గ్రామం పక్కన గల రాఘవేంద్ర పత్తి కంపెనీలో పనికి వెళ్తున్న మౌనికకు అదే కంపెనీలో ఆటో డ్రైవర్ గా పని చేసే ఎరుకలి అశోక్ తో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త అక్రమ సంబంధానికి దారితీసిందని ఏసీపి తెలిపారు. మౌనిక భర్త యాదయ్య తరచూ కొడుతున్నాడన్న సమాచారంతో అశోక్, మౌనికలు కలిసి తమ అక్రమ సంబంధానికి అడ్డు లేకుండా చేయాలని ఉద్దేశంతో ఫిబ్రవరి 18వ తేదీన సాయంత్రం ఏడు గంటల సమయంలో అశోక్ మృతుడు యాదయ్యను తన బాబాయి యొక్క ఊరు రామంజపూర్ లో విందు ఉందని వెంట తీసుకువెళ్లాడు. యాదయ్య మౌనికలను ఆటోలో తీసుకెళ్లిన అశోక్ రాత్రి 11 గంటల సమయంలో గూడూరు గ్రామం పెద్దగట్టు తాండ దాటిన తర్వాత రోడ్డు పక్కన ఆటో నిలిపి నిర్మానుష ప్రదేశానికి తీసుకువెళ్లి బాగా మద్యం తాగించారు. బాగా మద్యం తాగిన యాదయ్య నిదుల్లోకి జారుకోగానే ఒక వేట కొడవలితో మృతుడి గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. అంతేకాకుండా తమ వెంట తెచ్చుకున్న పెట్రోల్ ను అతనిపై పోసి శవాన్ని కాల్చినట్లు ఎసిపి రంగస్వామి తెలిపారు.

**దొరికారు ఇలా.**

నేరం జరిగాక ఇరుకలి మౌనిక అశోక్ లు పట్టణంలోని అయ్యప్ప కాలనీలో ఓ ఇల్లు




అద్దెకు తీసుకొని సహజీవనం చేస్తున్నారనీ ఎసిపి పేర్కొన్నారు. వీరిపై అనుమానం వచ్చిన పోలీసులు దర్యాప్తులో భాగంగా ఏప్రిల్ 23వ తేదీన ఇరువురిని షాద్ నగర్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారించారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు తడబడి ఉన్న వాస్తవ విషయాలను ఒప్పుకున్నారు అని ఏసిపి తెలిపారు. ఈ సందర్భంగా ఎక్కడ హత్య చేసి శవాన్ని పాతిపెట్టారు అక్కడికి నేరస్తులను తీసుకువెళ్లి వాస్తవాలు తెలుసుకున్నట్లు ఏసీపి తెలిపారు. అప్పటికే శవం పూర్తిగా ఎముకల గూడుగా మిగిలిందని సదరు ఎముకలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఒక ఆటో, వేట కొడవలి హత్యకు ఉపయోగించిన వస్తువులను సీజ్ చేసినట్లు ఏసీపి రంగస్వామి తెలిపారు. అక్రమ సంబంధం నేపథ్యంలోనే ఎరుకలి యాదయ్యను దారుణంగా హతమార్చి చంపారని, నిందితులు నేరం ఒప్పుకోవడంతో వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు రంగస్వామి తెలిపారు. ఈ కేసులో చాకచకంగా పని చేసిన సీఐ విజయ్ కుమార్, ఎస్సై సుశీల, హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్ సిబ్బంది సువర్ణ నరేందర్ రాజేష్ కరుణాకర్ లకు తగిన రివార్డులను ఇప్పించేందుకు పై అధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఎస్ఐ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లచెరువు కట్ట సుందరీకరణకు ప్రత్యేక చర్యలు


- అహల్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశాలు
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**వనపర్తి పట్టణం లోని నల్ల చెరువు సుందరీకరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులకు ఆదేశించారు. గురువారం అయన నల్ల చెరువు కట్టపై ఉదయపు నడక చేపట్టారు. సందర్భంగా కట్ట పై ఉన్న పట్టణ వాసులతో అయన ముచ్చటించారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లోని యువకులతో, చిన్నారులతో మాట్లాడారు. కట్టపై ఉన్న చెట్లను తొలగించి పూలచెట్లను నాట్టాలని సూచించారు. కిరాణం దుకాణ దారులు, వ్యాపారులతో, చిరువ్యాపారులతో మాట్లాడారు నల్లచెరువు కట్టను పూర్తి స్థాయిలో సుందరీకరణ చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# భారత్ దెబ్బకు మొదలైన పాకిస్తాన్ పతనం

**హైదరాబాద్,ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**పహల్గాంలో ఉగ్రవాద దాడి తర్వాత భారత్,పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావంతో పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ ఒక్కసారిగా పతనమైంది.పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. పాకిస్తాన్ స్టాక్ ఎక్స్చేంజ్ భారీగా పతనమైంది. మార్కెట్ ప్రారంభమైన వెంటనే స్టాక్ సూచీలు క్షీణించాయి. కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారత్ పాకిస్తాన్‌పై కఠినమైన నిర్ణయాలు తీసుకుంది.ఈ నేపథ్యంలో పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ కుదేలు అయింది. పహల్గాంలో ఉగ్రవాదులు పర్యాటకులపై అత్యంత దారుణంగా కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే.ఈ ఉగ్రదాడిలో 28 మంది మరణించారు.పాక్ ఉగ్రవాదుల దాడి తర్వాత భారత ప్రభుత్వం దయాది దేశం విషయంలో కఠినమైన చర్యలు చేపట్టింది.దాంతో పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ ప్రారంభమైన వెంటనే కుప్పకూలింది. పాకిస్తాన్ స్టాక్ ఎక్స్చేంజ్ (PSX) గురువారం ప్రారంభ వాణిజ్యంలో భారీ పత నాన్ని నమోదు చేసింది. ఈరోజు ప్రారంభ ట్రేడింగ్‌లో పాకిస్తాన్ KSE100 ఇండెక్స్ 2.12 శాతం (2485.85 పాయింట్లు) క్షీణించి 1,14,740.29 పాయింట్లకు చేరుకుంది. మార్కెట్ ప్రారంభమైన వెంటనే పెట్టుబడిదారులు అమ్మకాలు ప్రారంభించారు. పహల్గాంలో ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు భయాం దోళనకు గురయ్యారు.ఏప్రిల్ 24 వ తేదిన మార్కెట్ ప్రారంభమైన వెంటనే పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలు చేపట్టారు. ఫలితంగా స్టాక్ మార్కెట్లో భయాందోళనలు నెలకొన్నాయి.కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడి అనంతరం భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా అనేక కఠినమైన నిర్ణయాలను ప్రకటించింది.అందులో ప్రధానంగా సింధు జల ఒప్పందాన్ని నిలిపి వేయడం, వాఘాఅట్టారి సరిహద్దును మూసివేయడం,పాకిస్తాన్ పౌరులకు సార్క్ కింద వీసా మినహాయింపును రద్దు చేయడం వంటివి ఉన్నాయి. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు సింధు నది నీరు చాలా ముఖ్యమైనది.దయాది దేశం ఎక్కువగా ఆ నీటిపై ఆధారపడుతోంది. అంతేకాదు,పాకిస్థాన్ GDP వృద్ధి అంచనాలను IMF 2.6 శాతానికి తగ్గించింది. దీని ప్రభావంతో పాక్ స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. ఈరోజు పాక్ స్టాక్ మార్కెట్ అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొటోంది. కానీ, భారతీయ స్టాక్ మార్కెట్లపై మాత్రం ప్రభావం పెద్దగా పడలేదు.






# ఉగ్రవాదాన్ని అరికట్టాలి

- ఉగ్రదాడికి సిపిఐ నిరసన
- ఉగ్రవాదదిష్టిబొమ్మ దహనం
- ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపాలి
- సిపిఐ నాయకులు

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**దేశంలోఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపి ఉగ్రవాదాన్ని అరికట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి, సిపిఐ నేత గోపాలకృష్ణలు పిలుపునిచ్చారు. కాశ్మీర్ పహల్గామ్ వద్ద భారతీయులు పర్యాటకులు 27 మందిని ఉగ్రవాదులు కాల్చి చంపడంపై నిరసనగా సిపిఐ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ అంబేద్కర్ చౌక్ లో ఉగ్రవాదం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఉగ్రవాదంనశించాలని, మతసామరస్యం విలసిల్లాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యాటకుల పై ఉగ్రదాడి పిరికిపంద చర్య అన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశంలో నక్సలైట్ల ను చంపించే పనిపై ఉన్న దృష్టి ఉగ్రవాదులను మట్టు పెట్టడంలో లేదన్నారు. మా దేహం ముక్కలైన దేశాన్ని ముక్కలు కానీయబోమశన్నారు. పార్టీలు ఎన్ని ఉన్నా దేశం శాంతి సామరస్యం కాపాడడంలో ఏకమవుతామన్నారు. 27 మందిని బలిగొన్న ఉగ్రవాదులను వెంటనే శిక్షించాలని, ఇలాంటి ఘటనలు మళ్ళీ పురావృతం కాకుండా చూడాలన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఎన్ యఫ్ ఐ డబ్ల్యూ, ఏఐఎస్ఎఫ్, ఏఐటీయూసీ నేతలు కళావతమ్మ, గోపాలకృష్ణ, ఎర్ర కుర్మయ్య, శిరీష, వెంకటమ్మ, జ్యోతి, చిన్న కుర్మయ్య, బాలరాజు రాముడు, నరేష్, వంశి, విజయ్, ప్రకాష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈత రానివాళ్లు బావులు చెరువులకు వెళ్లొద్దు

- ఈత సరదా విషాదంగా మారకూడదు
- ఈత నేర్చుకునే వారు పెద్దల సమక్షంలోనే నేర్చుకోవాలి
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజాక్షేత్రం):**ఈత రాని వాళ్లు బావులు చెరువులకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని, ఈత సరదా విషాదంగా మారకూడదని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు ఈత మొన్న కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈత నేర్చుకునే వారు పెద్దల సమక్షంలోనే నేర్చుకోవాలని సూచించారు చిన్నచిన్న నిర్లక్ష్య పొరపాటు ప్రాణ నష్టానికి దారితీయవచ్చు అని హెచ్చరించారు. తల్లిదండ్రులు వేసవి సెలవులు ముగిసే వరకు పిల్లల పై దృష్టి పెట్టాలని సూచించారు. పోలీసు అధికారులు పట్టణాలలో గ్రామాలలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. వేసవి కాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు, సరదాకోసం, ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువలకు వెళుతుంటారు. వారిపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని అన్నారు. సెలవులు ఉన్నందున పిల్లలు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తగా ఉండాలి అన్నారు. తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకుండా చిన్నారులను ఈత కొట్టడానికి పంపించడం ద్వారా ఏవైనా అనుకోని సంఘటనలు జరిగితే జరిగే నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని అన్నారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఇట్టి విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లల యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ వేసవికాలంలో జిల్లాలో ఈత కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాలలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈతకు వెళ్ళినప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, పోలీసుశాఖతో ప్రజలంతా సహకరించాలని కోరారు.

# విద్యా వ్యవస్థను గాలికి వదిలేశారు

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్
- షాద్ నగర్ లో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా 26వ మహాసభలు
- మహాసభల సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక

**షాద్ నగర్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్రంలో ఆయా ప్రభుత్వాలు విద్యావ్యవస్థను గాలికి వదిలేశాయని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ ఆరోపించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రంగారెడ్డి జిల్లా 26వ మహాసభలు షాద్ నగర్ లోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ మహాసభలకు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ హాజరై మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970 లో కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో డిసెంబర్ 30,31 తేదీల్లో స్వాతంత్రం ప్రజాస్వామ్యం అనే లక్ష్యం పెట్టుకొని అధ్యయనం పోరాటం చదువుతూ పోరాడు..చదువుకై పోరాడు... అనే నినాదాలు తీసుకొని ముందుకు సాగుతుందని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు అనేక విద్యార్థి సమస్యల పైన అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్లో ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు ఈ రాష్ట్ర ప్రభుత్వాలు గురిచేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో కనిపిస్తుంది. కార్పొరేట్ నారాయణ శ్రీ చైతన్య విద్యాసంస్థలు తల్లిదండ్రుల దగ్గర కోట్ల రూపాయలు ఫీజుల రూపంలో దండకున్నటువంటి పరిస్థితి ఉంది కానీ ప్రభుత్వం ఈ కార్పొరేట్ విద్యా సంస్థల పైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అలాగే ప్రభుత్వ విద్యా సంస్థలు నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఆమనగల్ కేంద్రంలో నేటికీ ప్రభుత్వ కళాశాల అసంపూర్తిగా ఉండే చెట్ల కింద ఆరుబయట చదువుకున్నటువంటి పరిస్థితి ఉంధని, ఏదైతే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం రాష్ట్ర ప్రభుత్వం చేస్తా ఉంది విద్యారంగం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర బడ్జెట్లో 30% నిధుల కేటాయించాలని కొఠారి కమిషన్ చెప్తే కానీ ప్రభుత్వాలు విద్యారంగానికి నిధులు కేటాయించకుండా నెరవేరియం చేస్తున్న పరిస్థితి ఉంది. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నూతన జాతీయ విద్యా విధానం వల్ల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగే జరుగుతుంది కాబట్టి ఈ ఒక నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందన్నారు. ఈ సందర్భంగా 21 మందితోని నూతన జిల్లా కమిటీ 9 మందితో కార్యదర్శి వర్గం ఎన్ను కొన్నారు. ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కేవై ప్రణయ్, బి శంకర్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మస్కు చరణ్, వడ్ల శ్రీకాంత్ , గుండె శివ, ఏర్పుల తరంగ్, సహాయ కార్యదర్శిగా అరుణ్, మద్దెల శ్రీకాంత్, మీసాల స్టాలిన్ జిల్లా కమిటీ సభ్యులుగా బి. వంశీ , శ్రీనివాస్, విప్లవ కుమార్, తనీష్, ప్రణవ్, శివ, తరుణ్, రాము, చరణ్ తదితరులు ఎంపికయ్యారని తెలిపారు.




# ఎర్రబెల్లి దయాకరరావుకు షాక్.. కాంగ్రెస్‌లో చేరిన సన్నిహితుడు!

- కాంగ్రెస్‌లో చేరిన సోమేశ్వరరావు, పలువురు మాజీ సర్పంచ్‌లు, జెడ్పీటీసీలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర రావుకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య బీఆర్ఎస్ నాయకులు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో ఎర్రబెల్లి దయాకర రావు సన్నిహితుడు సోమేశ్వర రావు, పలువురు మాజీ సర్పంచ్‌లు, జెడ్పీటీసీ సభ్యులు ఉన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హెడ్ కానిస్టేబుల్స్ మరియు అధికారులతో సమావేశం నిర్వహించిన జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ

**జోగులాంబ గద్వాల,ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):** పోలీస్ స్టేషన్ ల నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్స్ దే కీలక పాత్ర అనీ,అందుకు అనుగుణంగా బాధ్యతాతో విధులు నిర్వహించి ప్రజలకు మంచి సేవలు అందించాలని జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ హెడ్ కానిస్టేబుల్స్ అధికారులను ఆదేశించారు. జిల్లా లోని పోలీస్ స్టేషన్ లలో, వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్స్ అధికారులతో ఈ రోజు జిల్లా ఎస్పీ గ్రీవెన్స్ హాల్ నందు సమావేశమై తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్స్ ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని,పోలీస్ వ్యవస్థలో గతంలో కంటే సాంకేతిక పరిజ్ఞానం చాలా పెరిగిందని, సీసీటి ఎన్ ఎస్ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లలో ఎవరెవరు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.సెక్షన్ ఇంచార్జి తో పాటు కేసుల ఇన్వెస్టిగేషన్ లో అవగాహన మరింత పెంచుకోవాలని అన్నారు. కోర్టు డ్యూటీ అధికారులతో రోజు వారి కోర్టు కేసుల వివరాలు,ట్రయల్స్, సమ్మా న్స్ వివరాలు తెలుసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదు దారుడికి చట్ట ప్రకారం న్యాయం చెయ్యాలని,గస్తీ డ్యూటీ వారిని రాత్రి వేళల్లో నేరాలు జరగకుండా బ్రీఫింగ్ చేసి సరైనా విధంగా జరిగేలా చూడాలని అన్నారు.పోలీస్ స్టేషన్ ఫంక్షనింగ్ ఇంప్రూవ్ అయ్యేలా ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి ,జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల నుండి వచ్చిన హెడ్ కానిస్టేబుల్స్, వవిధ విభాగాల హెడ్ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.






# కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు వెనక్కి తీసుకోవాలి

- కార్మికులను విచ్ఛిన్నం చేసే మతోన్మాద చర్యలు తిప్పి కొడదాం
- మే 20న జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతం చేద్దాం
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జయలక్ష్మి

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):** కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలు వెనక్కి తీసుకోవాలని, కార్మికులను విచ్చినం చేసి మతోన్మాద చర్యలను ఐక్యంగా కలిసి తిప్పికొడదామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జయలక్ష్మి సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి యాదవ భవన్ లో తెలంగాణ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, సిఐటియు, టియుసిఐ, ఏఐటీయూసీ, బి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో మే 20న జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా సదస్సు జరిగింది. జిల్లా సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని, కార్మికులను విచ్ఛిన్నం చేసే మతోన్మాద చర్యలను తిప్పి కొట్టాలని మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తీర్మానం ప్రవేశ పెట్టగా కార్మికులందరూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. కేంద్రం లోన మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నదని విమర్శించారు. ఈ లేబర్ కోడ్స్ వెనక్కి తీసుకోవాలని ఈ సమ్మె జరుగుతున్నదని అన్నారు. ఆకాశాన్నింటిన కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం కార్మికుల పొట్ట కొట్టే విధంగా నేషనల్ ఫ్లోర్ లేవల్ మినిమం వేజ్ ను రోజుకు 178/ రూపాయలుగా మోడీ ప్రభుత్వం నిర్ణయించడం అన్యాయం. కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం తదితర స్కీములో పనిచేస్తున్న కార్మికులందరికీ కార్మికులుగా గుర్తించాలని, అన్ని రంగాల కార్మికులకు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం రాజు, గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. యన్. రమేష్, ఎస్ రాము, సిఐటియు జిల్లా నాయకులు నందిమల్ల రాములు, నారాయణమ్మ, జ్యోతి, టియుసిఐ జిల్లా నాయకులు రాజు, గణేష్ ఏఐటీయూసీ నాయకులు రమేష్, కుర్మయ్యలు పాల్గొన్నారు.



# ఉగ్రదాడిలో మరణించిన వారికి ఘన నివాళులు


**రాజేంద్రనగర్, ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే పహల్గామ్‌లో ఉగ్రవాదులు కేవలం పర్యాటకులను మాత్రమే టార్గెట్ చేసుకుని కాల్పులు జరిపారు. ఇందుకు నిరసనగా గురువారం రాజేంద్రనగర్ శంషాబాద్ పట్టణంలో హిందూ సంఘాలు వేల సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. పర్యాటకులను టార్గెట్ చేసి నిర్దాక్షణ్యంగా చంపి పొట్టన పెట్టుకున్నారు. ఇలాంటి ఉగ్రదాడి జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్క హిందూ సంఘాలు ఐక్యత ఉండాలని హిందూ సంఘాల నాయకులు వ్యక్తం చేశారు. దేశం సురక్షితంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా కాకుండా కులం మతం భేదం లేకుండా ఐక్యత చాటుకు నినాదాలతో భారీగా ర్యాలీ నిర్వహించారు.

# పహల్గాం టూరిస్టులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

**చేవెళ్ల ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):** చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ మహాసభ గ్రామ కార్యదర్శి నీలని ఎలీషా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ కాశ్మీర్ ప్రాంతంలో టూరిస్టులపై జరిగిన పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రదాడిని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని 27 మంది అమాయక ప్రజలు ఉగ్రదానికి బలి అయిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో గత మూడు సంవత్సరాల నుండి ఆర్మీ రిక్రూట్మెంట్ జరగడం లేదని రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ చెప్పడం పాలకపక్షాలు సిగ్గుతో తల దించుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు భారతదేశంలో 145 కోట్ల మంది ఒకసారి తలచుకుంటే ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూ భారతదేశం పైకి ఉసిగొలుపుతున్న పాకిస్తాన్ అనే దేశం ఎక్కడ ఉంటుందో ఒకసారి ఊహించుకోవాలని హెచ్చరించారు. దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మైనారిటీలపై దళితులపై దాడులు పెరిగాయని నిత్యవసర వస్తువులు ఆకాశాన్ని ఉంటున్నాయని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే భారతదేశంలో మాత్రం దానికి భిన్నంగా గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ప్రజల యొక్క కొనుగోలు శక్తి రోజుకు తగ్గుతుందని దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని ఆర్థిక దోపిడీ జరుగుతుందని బడా పారిశ్రామికవేత్తలకు బడా బాబులకు పాలక పక్షాలు వత్తాసు పలుకుతున్నాయని తెలిపారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని లేదంటే ప్రజా పోరాటాలను ఉదృతం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నియోజకవర్గం ఇన్చార్జి కే రామస్వామి ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.

గ్రామ శాఖ మహాసభలో గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని గ్రామ కార్యదర్శిగా నీలని ఎలీషా సహాయ కార్యదర్శులుగా రాయిని యాదమ్మ ఎర్ర బీరప్ప సభ్యులుగా ఎర్ర యాదయ్య బుచ్చయ్య భాగ్యమ్మ యాదమ్మ రఘు సుధాకర్ గౌడ్ మల్లేష్ నర్సింహులు సత్తయ్య కృష్ణ అంజయ్య మల్లయ్య గోపాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు.



## ఇన్ఫోసిస్ లో జాబ్ కోసం తెలంగాణ యువకుడి అతి తెలివి...

# 15 రోజుల్లో దొరికిపోయాడు!

- ఇన్ఫోసిస్ లో ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న యువకుడు సాయి ప్రశాంత్
- వర్చువల్ ఇంటర్వ్యూలో తన స్నేహితుడ్ని కూర్చోబెట్టిన వైనం
- ఉద్యోగంలో చేరాక కమ్యూనికేషన్ స్కిల్స్ లో తడబాటు
- పక్కా ఆధారాలతో పట్టేసిన ఇన్ఫోసిస్ వర్గాలు
- బెంగళూరులో కేసు నమోదు




**తెలంగాణ బ్యూరో ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):** ప్రముఖ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం సంపాదించేందుకు ఓ తెలంగాణ యువకుడు మోసపూరిత మార్గాన్ని ఎంచుకున్నాడు. వర్చువల్ ఇంటర్వ్యూకు తన స్థానంలో వేరొకరిని (ఇంపోస్టర్) ప్రవేశపెట్టి యాజమాన్యాన్ని తప్పుదోవ పట్టించాడు. అయితే, ఉద్యోగంలో చేరిన కొద్ది రోజులకే అసలు విషయం బయటపడటంతో కంపెనీ అతడిని విధుల నుంచి తొలగించి, పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే.. తెలంగాణకు చెందిన రాపా సాయి ప్రశాంత్ అనే యువకుడు ఇన్ఫోసిస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నాడు. ఇందుకోసం అతను ఒక జాబ్ పోర్టల్ ద్వారా తన రెజ్యూమెను ఇన్ఫోసిస్‌కు రిక్రూట్‌మెంట్ సేవలు అందించే సంప్రదా సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ అనే సంస్థకు పంపించాడు. ఆ సంస్థ ప్రాథమిక వివరాలు పరిశీలించి, ప్రశాంత్ రెజ్యూమెను ఇన్ఫోసిస్‌కు ఫార్వార్డ్ చేసింది. అనంతరం, ఇన్ఫోసిస్ ఈ ఏడాది జనవరిలో ప్రశాంత్‌కు వర్చువల్ ఇంటర్వ్యూ నిర్వహించింది. ఈ ఇంటర్వ్యూకు ప్రశాంత్ హాజరు కాకుండా, తన స్నేహితుడిని తనలా నటించమని పురమాయించాడు. ఇంటర్వ్యూలో ఆ డమ్మీ అభ్యర్థి ప్రతిభ కనబరచడంతో, ఇన్ఫోసిస్ ప్రశాంత్‌ను ఎంపిక చేసి ఆఫర్ లెటర్ జారీ చేసింది. ఆ తర్వాత ప్రశాంత్ విధుల్లో చేరాడు. అయితే, ఉద్యోగంలో చేరిన తర్వాత ప్రశాంత్ కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఇతర పనితీరు ఇంటర్వ్యూ సమయంలో ప్రదర్శించిన దానికి పొంతన లేకుండా ఉండటంతో కంపెనీ ప్రతినిధులకు అనుమానం కలిగింది. దీంతో వారు వర్చువల్ ఇంటర్వ్యూ స్క్రీన్‌షాట్లను, ప్రశాంత్ ఫోటోను పోల్చి చూడగా అసలు మోసం బయటపడింది. ఇంటర్వ్యూకు హాజరైంది ప్రశాంత్ కాదని, వేరొక వ్యక్తి అని నిర్ధారణకు వచ్చారు. సుమారు 15 రోజుల పాటు ప్రశాంత్ ఉద్యోగం చేసినట్లు సమాచారం. ఈ మోసం వెలుగులోకి రావడంతో ఇన్ఫోసిస్ యాజమాన్యం తక్షణమే ప్రశాంత్‌ను ఉద్యోగం నుంచి తొలగించింది. అనంతరం, రిక్రూట్‌మెంట్ భాగస్వామి అయిన సంప్రదా సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ అకౌంట్స్ మేనేజర్ కిశోర్ ద్వారా బెంగళూరులోని అడుగోడి పోలీస్ స్టేషన్‌లో ప్రశాంత్‌పై మోసం (చీటింగ్), ఇంపర్సొనేషన్ (ఒకరిలా మరొకరు నటించడం) కింద ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఐటీ చట్టం, భారతీయ న్యాయ సంహిత (BNS)లోని సెక్షన్లు 318, 319 కింద కేసు నమోదు చేశారు.

## ఇది రాజకీయ అంశం కాదు.. జాతీయ సమస్య: ఓవైసీ

**హైదరాబాద్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):** పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని భారత్ తీవ్రంగా ఖండించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఇప్పటికే భారత్ ప్రతీకార చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలో బుధవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ సమావేశానికి తమ పార్టీని ఆహ్వానించకపోవడంపై ఎంపి అసదుద్దీన్ ఓవైసీ స్పందించారు. ఈ విషయంపై బుధవారం రాత్రి కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుతో మాట్లాడానని చెప్పిన ఆయన.. ఐదు నుంచి 10 మంది ఎంపిలు ఉన్న పార్టీలనే సమావేశానికి ఆహ్వానిస్తున్నారని రిజిజు చెప్పినట్లు తెలిపారు. తక్కువ ఎంపిలు ఉన్న పార్టీలను ఎందుకు ఆహ్వానించరని అడిగితే.. అందరిని పిలిస్తే.. ఎక్కువ సమయం పడుతుందని.. అందుకే పిలవడం లేదని చెప్పినట్లు ఓవైసీ పేర్కొన్నారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ.. 'ఇది కేవలం బిజెపి లేదా ఇతర పార్టీల అంతర్గత సమావేశం కాదు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే అఖిలపక్ష భేటీ. దీని ద్వారా మనం గట్టి సందేశం ఇవ్వాలి. అఖిలపక్షల సూచనలకు ప్రధాని ఓ గంట సమయం కేటాయించలేరా? మీ సొంతపార్టీకే మెజారిటీ లేదు. ఇది కేవలం రాజకీయ అంశం కాదు.. జాతీయ సమస్య. నిజమైన అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని మోడీని కోరుతున్న పార్లమెంట్‌లో ఎంపిలు ఉన్న అన్ని పార్టీలను పిలవాలి' అని ఓవైసీ అన్నారు.



# పేరు గొప్ప.. ఊరు దిబ్బ! అవసరాలకు అక్కరకు రాని ఇ హెచ్ ఎస్,జెఎహెచ్ఎస్

- నిమ్స్ మినహా ఎక్కడా అమలు లేదు
- అక్కడ కూడా సవాలక్ష పరిమితులు
- రోడ్డు ప్రమాదంతో కోమాలో ఉన్న పేషంట్..
- ఈహెచ్ఎస్ వర్తించదన్న నిమ్స్ హాస్పిటల్
- 'కేసీఆర్ మార్క్' ఉద్యోగుల హెల్త్ స్కీమ్
- ఏ మాత్రం మార్పులు చేయని రేవంత్
- ఆవేదనలో ప్రభుత్వోద్యోగులు, జర్నలిస్టులు

**హైదరాబాద్, ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):** ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్, జర్నలిస్ట్‌ల హెల్త్ స్కీమ్.. ఈ రెండూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన బీఆరెస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టుల కోసం తీసుకొచ్చిన పథకాలు. పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్న సామెత చందాన.. ఉద్యోగులకు, జర్నలిస్ట్‌లకు ఆపత్కాలంలో ఆదుకునే విధంగా లేవు. దీంతో రోడ్డు ప్రమాదాలతో పాటు ఇతర కఠినమైన జబ్బులు వచ్చినప్పుడు ఉపయోగపడటం లేదని ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో నిత్యం కేసీఆర్ పాలసీలను తప్పు పట్టిన రేవంత్ రెడ్డి.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత కనీసం ఈ స్కీమ్‌లో మార్పులు చేయక పోవడంపై ఉద్యోగులు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కోమాలోకి పోయిన పేషంట్‌కు నిమ్స్‌లో ఈహెచ్ఎస్ వర్తించదని తేల్చి చెప్పారంటే.. కేసీఆర్ తీసుకొచ్చిన అతిపెద్ద ఉద్యోగుల హెల్త్ స్కీమ్ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని ఉద్యోగులు అంటున్నారు. స్కూల్ టీచర్ల దంపతుల కుమార్తె ఈ నెల 17వ తేదీన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లిపోయింది. రోడ్డుపైనే కారును పార్క్ చేసిన డ్రైవర్.. నిర్లక్ష్యంగా డోర్ తీయడంతో కారు పక్క నుంచే ఆ యువతి వెళుతున్న స్కూటీకి తగిలింది. దీంతో ఆ యువతి స్కూటీ పై నుంచి కింద పడింది. వెంటనే వెనుకాల వస్తున్న ద్విచక్రవాహనం రోడ్డుపై పడిన ఆ అమ్మాయిపై తల మీదుగా వెళ్లింది. ఈ ప్రమాదంలో ఆ యువతి తలకు బలమైన గాయమైంది. కోమాలోకి వెళ్లిపోయింది. విషయం తెలుసుకున్న అమ్మాయి తల్లిదండ్రులైన టీచర్లు తమ కుమార్తెను అప్పటికప్పుడు యశోదా ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి వైద్య ఖర్చులు భరించలేక.. ఆదివారం సాయంత్రం నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వచ్చీరావడంతోనే తమ ఈహెచ్ఎస్ కార్డు ద్వారా ఎమర్జెన్సీ వార్డులో చేర్పించారు.

ఎమర్జెన్సీ నుంచి ఐసీయూకు మార్చిన తరువాత.. న్యూరో డిపార్ట్‌మెంట్‌కు కేసును బదిలీ చేశారు. బ్రెయిన్ డ్యామేజ్ అయినందున సర్జరీ చేయడం కష్టమని, వెంటిలేటర్ పైననే ఉంచి వైద్య చికిత్స అందించాలని న్యూరో డిపార్ట్‌మెంట్‌వాళ్లు సూచించారు. న్యూరోలో సర్జరీకే ఈహెచ్ఎస్ వస్తుంది కానీ.. ఇతర వైద్య సేవలకు వర్తించదని చెబుతూ డబ్బు చెల్లించి వైద్యం చేయించుకోవాలని ఆసుపత్రి యజమాన్యం ఉచిత సలహా ఇచ్చింది. రోడ్డు యాక్సిడెంట్‌లో తీవ్ర గాయాల పాలైన తమ బిడ్డకు ఈహెచ్ఎస్ మేరకు చికిత్స అందించమంటే డబ్బులు చెల్లించాలని చెప్పడమేమిటని ఆ దంపతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు హెల్త్ కార్డు ఉన్న తరువాత కూడా అత్యవసర వైద్యానికి చెల్లింపులు చేయాలనడం ఎంత వరకు సమంజసం అని అంటున్నారు.

ఈహెచ్ఎస్‌లో అన్నింటికీ వైద్య సేవలు అందడం లేదని ఉద్యోగ సంఘాల నాయకులు చెబుతున్నారు. కార్డుదారులు కార్పొరేట్ హాస్పిటల్స్‌కు వెళితే లోనికి కూడా రానీయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగుల హెల్త్ కార్డుల విషయంలో ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని టీజీవో అధ్యక్షుడు శ్రీనివాస్ రావు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయన్నారు. కేసీఆర్ తన ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల మనోధైర్యం మీద దెబ్బతీశారని, ఉద్యోగ సంఘాలు తమ పరపతిని కోల్పోయాయని అన్నారు. దీంతో ఇప్పటికీ ఉద్యోగులు మనో ధైర్యంతో ముందడుగు వేయలేని పరిస్థితి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఉద్యోగులకు వైద్యసేవలతో పాటు, ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు కూడా సరిగ్గా రావడం లేదని శ్రీనివాస్‌రావు తెలిపారు. ఇన్సూరెన్స్ కాంపోనెంట్ కింద తాము కొంత సొమ్ము చెల్లిస్తామన్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని టీఎన్జీవో సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి రాయికంటి ప్రతాప్ అన్నారు. తమ ఉద్యోగులకు వైద్య సేవలు అందించడానికి రూ.1000 కోట్లు అవసరం అవుతాయని, తమ వేతనాల నుంచి రూ.400 కోట్లు ఇస్తామని, మిగిలిన 600 కోట్లు గవర్నమెంట్ కాంపోనెంట్ కింద చెల్లించి స్కీమ్‌లు అమలు చేయాలని కోరినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రతాప్ ఆవేదన వ్యక్తం చేశారు.




# నేడు జమ్మూకశ్మీర్‌కు రాహుల్ గాంధీ.. పహల్గాం బాధితులకు పరామర్శ

- పహల్గాం ఉగ్రదాడి బాధితులకు అనంతనాగ్ ఆసుపత్రిలో రాహుల్ గాంధీ పరామర్శ
- దాడి వార్త తెలిసి అమెరికా పర్యటన మధ్యలోనే ముగించుకుని రాక
- పహల్గాం ఘటనకు నిరసనగా దేశవ్యాప్త కాంగ్రెస్ కొవ్వొత్తుల ర్యాలీలు
- 'సంవిధాన్ బచావో' కార్యక్రమం ఏప్రిల్ 27కు వాయిదా




**నేషనల్ బ్యూరో ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):** లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ నేడు జమ్మూ కశ్మీర్‌లో పర్యటించనున్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో గాయపడిన వారిని ఆయన పరామర్శించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అనంతనాగ్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కలుసుకుని వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోనున్నారు. ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన రాహుల్ గాంధీ, పహల్గాం ఉగ్రదాడి ఘటన గురించి తెలియగానే తన పర్యటనను మధ్యలోనే ముగించుకుని హుటాహుటిన భారత్‌కు తిరిగి వచ్చారు. ఈ రోజు అఖిలపక్ష సమావేశంలో కూడా ఆయన పాల్గొన్నారు. ఉగ్రవాద దాడి నేపథ్యంలో ఆయన కశ్మీర్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. మంగళవారం సాయంత్రం జరిగిన అఖిలపక్ష సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, నిఘా సంస్థల అధికారులు పాల్గొని, పహల్గామ్ దాడి పరిణామాలపై నేతలకు వివరించారు. సమావేశం అనంతరం లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఈ దాడిని ఖండించాయి. ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైనా ప్రతిపక్షాలు పూర్తి మద్దతు ఇస్తాయి" అని తెలిపారు. మరోవైపు, పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా పార్టీకి చెందిన అన్ని రాష్ట్ర, జిల్లా శాఖలు కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించనున్నాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ దాడులకు వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించనున్నట్లు తెలిపాయి. ఇదే సమయంలో, ఏప్రిల్ 25, 26 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన 'సంవిధాన్ బచావో' కార్యక్రమాన్ని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఏప్రిల్ 27వ తేదీకి వాయిదా వేసినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇది కశ్మీర్‌పై జరిగిన దాడి.. మా రక్తం మరిగిపోతుంది: సినీనటుడు ప్రకాశ్ రాజ్

- పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడిని ఖండించిన నటుడు ప్రకాశ్ రాజ్
- ఇది అమాయకులపైనే కాదు, కశ్మీర్‌పై జరిగిన దాడిగా అభివర్ణన
- నిజమైన కశ్మీరీలు హంతకులు కాదని, ఈ చర్య సిగ్గుచేటని వ్యాఖ్య
- బాధిత కుటుంబాలకు క్షమాపణ చెబుతూ... సంఘీభావం ప్రకటన



**హైదరాబాద్ ఏప్రిల్ 24(ప్రజాక్షేత్రం):** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి ఘటనపై ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ తీవ్రంగా స్పందించారు. ఈ దుశ్చర్యతో తమ రక్తం మరిగిపోతోందని అన్నారు. ఈ దారుణ మారణకాండను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా ఓ సుదీర్ఘమైన, భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. ఈ దాడి కేవలం అమాయకులపై జరిగిన దాడి మాత్రమే కాదని, మొత్తం కశ్మీర్‌పై, కశ్మీరీల ఆతిథ్యంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. ఈ ఘటన ప్రతి కశ్మీరీ హృదయాన్ని ముక్కలు చేసిందని, మాటలు రావడం లేదని ప్రకాశ్ రాజ్ తన పోస్టులో ఆవేదన వ్యక్తం చేశారు. అంతులేని బాధతో ఈ పోస్ట్ రాస్తున్నట్లు పేర్కొన్నారు. "మన ఇంటికి వచ్చిన అమాయక అతిథులను దారుణంగా కాల్చి చంపారు. మన ప్రశాంత వాతావరణాన్ని ఆస్వాదించడానికి వచ్చిన పర్యాటకులు భయానక స్థితిని ఎదుర్కొన్నారు. ఈ అనాగరిక దాడి శతాబ్దాల సంప్రదాయాలకు జరిగిన అవమానం, మన విశ్వాసాన్ని దెబ్బతీసే దుష్ట చర్య" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దుశ్చర్యకు సిగ్గుపడుతున్నామని, తమ రక్తం మరిగిపోతోందని ప్రకాశ్ రాజ్ తెలిపారు. "ఇలాంటివి జరిగిన ప్రతిసారి, అవమాన భారాన్ని మోయాల్సి వస్తోంది. దీన్ని అస్సలు క్షమించలేం. ఇది భయంకరమైన, పిరికిపంద చర్య" అని ఆయన అన్నారు. కశ్మీరీలు మౌనం వీడి, ఈ క్రూరమైన చర్యను ముక్తకంఠంతో ఖండించాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. "ఇది నిజమైన కశ్మీరీలు చేసింది కాదు. మా తల్లిదండ్రులు హంతకులను పెంచలేదు. ఇలాంటి చర్యలకు ఎలాంటి సమర్థన లేదు. ఇది కేవలం సిగ్గుపడాల్సిన అంశం" అని ప్రకాశ్ రాజ్ స్పష్టం చేశారు. ఈ దాడి వెనుక ఉగ్రవాదుల ఉద్దేశం ఏమిటో అర్థం కావడం లేదని, వారి చర్య కొన్ని కుటుంబాలను నాశనం చేసి, పిల్లలను అనాథలుగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కశ్మీర్‌ను ఆటస్థలంగానో, యుద్ధ క్షేత్రంగానో చూడవద్దని ఆయన హితవు పలికారు. అతిథులను గౌరవించే ప్రదేశం కశ్మీర్ అని గుర్తుచేశారు. చివరగా, దాడిలో బాధితులైన కుటుంబాల బాధ తమ అందరిదని పేర్కొంటూ వారికి సంఘీభావం ప్రకటించారు. "మీరు కశ్మీర్‌లో ప్రశాంతంగా ఉండటానికి వచ్చారు. కానీ, మేము దానిని కాపాడలేకపోయాం. అందుకు క్షమించమని అడుగుతున్నాం" అంటూ ప్రకాశ్ రాజ్ తన పోస్ట్‌ను ముగించారు.



# పవన్ కళ్యాణ్ ఈజ్ బ్యాక్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఏపీ డిప్యూటీ సీఎంగా రాజకీయాల్లో బిజీగా ఉన్నాడు. పవన్ కళ్యాణ్ చేతిలో "ఓజి", "హరిహర వీరమల్లు", "ఉస్తాద్ భగత్ సింగ్" అనే సినిమాలు ఉన్నాయి. అయితే పవన్ రాజకీయాలు కారణంగా ఈ సినిమా షూటింగ్ లు ఆగిపోయాయి. దాంతో ఈ సినిమాలు ఎప్పుడో రిలీజ్ ఆవలి కానీ అవన్నీ వాయిదా పడుతూ వస్తున్నాయి. ఈ క్రమంలో పవన్ ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మూడు సినిమాల షూటింగ్ ను త్వరలోనే పూర్తి చేయాలనీ పవన్ ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జూలై నుండి "ఉస్తాద్ భగత్ సింగ్" సినిమాకి డేట్స్ ఇవ్వనున్నారు అని సమాచారం. అలాగే జూలై నాటికి "ఓజీ" సినిమా షూటింగ్ పూర్తి చేయడానికి డేట్స్ సర్దుబాటు చేస్తున్నారు. ఇక "హరిహర వీరమల్లు" సినిమాకు కేవలం ఒక వారం డేట్స్ ఇస్తే సరిపోతుంది కాబట్టి, మే ప్రారంభంలో షూటింగ్ మొదలు పెట్టనున్నారు. ఈ ఏడాది మొత్తం సినిమాలను పవన్ పూర్తి చేయనున్నారు.

# 'కల్కి 2' రిలీజ్ ఎప్పుడంటే.. నాగ్ అశ్విన్ ఫన్నీ రిప్లై



ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'కల్కి 2898 ఏడీ'. గతేడాది విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల సునామీ సృష్టించింది. దీంతో దీని సీక్వెల్ కోసం అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న నాగ్ అశ్విన్ 'కల్కి 2' రిలీజ్‌పై ఫన్నీ రిప్లై ఇచ్చారు.
'కల్కి 2' ఎప్పుడు రిలీజ్ చేస్తారని అడగ్గా.. "కల్కిని 3, 4 గ్రహాలు ఒకే వరుసలో ఉన్నప్పుడు విడుదల చేశాను. దాని సీక్వెల్‌ను 7, 8 గ్రహాలు ఒకే వరుసలోకి వచ్చినప్పుడు రిలీజ్ చేస్తా. వేచి ఉండండి" అని ఫన్నీగా స్పందించారు. ప్రస్తుతం ఆయన రిప్లై వైరల్‌గా మారింది. ఇక ఇటీవల కూడా ఆయన 'కల్కి 2'పై స్పందించారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉన్నట్లు చెప్పారు. పార్ట్ 2లో ప్రభాస్ ఎక్కువసేపు స్క్రీన్‌పై కనిపిస్తారని.. ముఖ్యంగా భైరవ, కర్ణ యాంగిల్‌లోనే కథ సాగుతుందని తెలిపారు. రెండో భాగంలో వీరిద్దరి పాత్రలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందన్నారు.



# ఆ పని చేసి తప్పుచేశా.. ఇకా రెండో కూతురి పెళ్లి చేయా

టాలీవుడ్ సీనియర్ నటుడు జగపతి.. ఒకప్పుడు హీరోగా ఓ వెలుగు వెలిగారు. తర్వాత విలన్‌గా అదరగొట్టేస్తున్నాడు. క్రమంగా అవకాశాలు తగ్గడంతో వెంటనే ప్రతినాయకుడిగా మారిన జగపతి బాబు అప్పుడప్పుడు ఇంటర్వ్యూలు ఇస్తూ హాట్ టాపిక్ అవుతున్నాడు. జగపతి బాబు ఏది మాట్లాడిన ముక్కుసూటిగా మాట్లాడేస్తాడు. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో తాను మాట్లాడుతూ.."తన పెద్ద కూతురికి పెళ్లిచేసి తప్పుచేశానని.. పిల్లలు వారికి నచ్చినట్లు మనం బతకనిస్తే అది ప్రేమ అవుతుందని, బాధ్యత అంటే మన స్వార్థం కోసం పిల్లలను బలిచేయడమే" అని అన్నారు. నా దృష్టిలో బాధ్యతకన్నా ప్రేమనే గొప్పదని నమ్ముతా. బాధ్యత అనేది పూర్తిగా రాంగ్ వర్డ్. బాధ్యత అంటే పిల్లల్ని పెళ్లి చేసుకోమని చెప్పడం.. ప్రేమ అంటే నీకు ఏది ఇష్టమైతే అది చేయమని పిల్లలకు చెప్పడమని జగపతిబాబు చెప్పుకొచ్చారు. ఇక పిల్లల విషయంలో జగపతి బాబు తీసుకునే నిర్ణయాల విషయంలో ఆయన భార్య కూడా తనతో ఏకీభవిస్తుందని అన్నారు.ఇక పెద్ద కుమార్తెకి పెళ్లి చేసి తప్పు చేశాను, ఇప్పుడు చిన్న కుమార్తెకి తాను పెళ్లి చేయను అంటున్నారు. "నువ్వు ఎవరినైనా ఇష్టపడినా, ప్రేమించిన వ్యక్తి ఎవరైనా ఉంటే చెప్పు.. అతన్ని పెళ్లి చేసుకుంటానంటే అప్పుడు పెళ్లి చేస్తా " నాకు నేనుగా పెళ్లి మాత్రం చేయనని ఖరాఖండీగా జగపతి బాబు చెప్పేశారు.



# నన్ను అలా ఎవరైనా పిలుస్తే.. చాలా ఇష్టం

హిందీ, తెలుగు, తమిళం తదితర భాషల్లో హీరోయిన్‌గా తమన్నా పలు చిత్రాలు చేసి అగ్ర కథానాయకిగా మెప్పిస్తుంది. మధ్య మధ్యలో ప్రత్యేక పాటల్లో నటిస్తున్నా అవి ఆమె కెరీర్‌కు ప్లస్ అయ్యాయే కానీ ఎలాంటి నష్టాన్ని తీసుకురాలేదు. మరోవైపు ఇప్పటికీ కథానాయకిగా ఛాన్సులు కూడా దక్కించుకోవడం విశేషం. ఈ అమ్మడు బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో ప్రేమలో పడిన తర్వాత కాస్త అవకాశాలు తగ్గినా.. ఆమె క్రేజ్ మాత్రం కొంచెం కూడా తగ్గలేదు. ఇందుకు కారణం ఆమె ఇప్పటికీ ఐటమ్ సాంగ్స్‌కు స్పెషలిస్ట్ అనిపించుకోవడమే. ఈమెను అందరూ మిల్కీ బ్యూటీ అని పిలుచుకుంటారు. అందుకు తగిన గ్లామర్ ఆమెలో ఉందని కూడా చెప్పవచ్చు. అయితే ఇటీవల ఒక సమావేశంలో తమన్నా మాట్లాడుతూ.. మిల్కీ బ్యూటీ అనే పట్టం తనకు మొదట్లో అభిమానులు ఇచ్చారని గుర్తుచేసుకుంది. ఆ తర్వాత మీడియా దాన్ని ఎక్కువగా వాడటంతో ఆ పదం చాలామందికి దగ్గరైంది. దానివల్ల తాను ఇబ్బందులు పడ్డానని అనుకున్నారు. కానీ, అందులో ఎలాంటి నిజం లేదు. అలా పిలుస్తే ఎవరికి ఇష్టం ఉండదో చెప్పండి అంటూ నవ్వేసింది. తాము పనిచేస్తోంది రంగుల ప్రపంచంలో అని, ఇక్కడ అందుకు తగ్గట్టుగా అందంగా ఉండాలని, అందుకోసమే తాను నిరంతరం ప్రయత్నిస్తున్నానని తమన్నా పేర్కొంది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330